59. ఖులిల్-హేమ్దు-లిల్లాహి-వ-సలామున్-అలా-ఇబాది-హిల్లజీ-నస్-తేఫా-ఆల్లాహు-ఖైరున్-అమ్మా-యుష్రికూన్. 60. అమ్మన్-ఖల-ఖేస్-సమా-వాతి-వల్-అర్జ-వ-అన్-జేల-లకుమ్-మినస్-సమాఇ-మాఅన్-ఫ-అమ్-బత్నా-బిహీ-హేదా-ఇఖే-జేత-బహ్-జతిన్-మా-కాన-లకుమ్-అన్-తుమ్బితూ-షజరహా. అ -ఇలా-హుమ్-మ-తేల్లాహి. బల్-హుమ్-ఖౌమున్-యతే-దిలూన్. 61. అమ్మన్-జతేలల్-అర్జ-ఖేరారన్-వ-జతేల-ఖిలా-లహా-అన్-హారన్-వ-జతేల-లహా-రవాసియ-వ-జఅల-బైనల్-బహ్-రైని-హాజిజెన్-అ-ఇలా-హుమ్-మతేల్లాహి. బల్-అక్-సరుహుమ్-లా-యతే-లమూన్. 62. అమ్మన్-యుజీ-బుల్-ముజ్-తేర్ర-ఇజా-దతేహు-వ-యక్-షిఫుస్-సూఅ-వ-యజ్-తేలుకుమ్-ఖుల-ఫాఅల్-అర్జి.అ-ఇలా-హుమ్-మఅ-ల్లాహి. ఖేలీలమ్-మా-తజేక్కరూన్. 63. అమ్మన్-యహ్దీ-కుమ్-ఫీ-జులు-మా-తిల్-బర్రి-వల్-బహ్రి-వమన్-యుర్-సి-లుర్-రియాహే-బుష్-రమ్-బైన-యదై-రహ్-మతిహీ. అ-ఇలాహుమ్-మతేల్లాహి.తతే-లల్లాహు-తేమ్మా-యుష్-రికూన్. 64. అమ్మన్-యబ్-దఉల్-ఖల్ఖ-సుమ్మ-యుఈ-దుహూ-వ-మన్-యర్-జుఖుకుమ్-మినస్-సమాఇ-వల్-అర్జి. అ-ఇలాహుమ్-మతేల్లాహి-ఖుల్-హాతూ-బుర్-హానకుమ్-ఇన్-కున్తుమ్-సాదిఖీన్. 65. ఖుల్-లా-యతేలము-మన్-ఫిస్-సమావాతి-వల్-అర్జిల్-గైబ-ఇల్-లల్లాహు. వమా-యష్-ఉరూన-అయ్యాన-యుబ్-తేసూన్.

امن خلق ٢٠ ٣٨٣ النمل ٢٧

الجزء ٢٠

أَمَّنْ خَلَقَ السَّمٰوٰتِ وَالْأَرْضَ وَأَنْزَلَ لَكُمْ مِّنَ
السَّمَآءِ مَآءً فَأَنْۢبَتْنَا بِهٖ حَدَآئِقَ ذَاتَ بَهْجَةٍ مَا كَانَ
لَكُمْ أَنْ تُنْۢبِتُوْا شَجَرَهَا ءَاِلٰهٌ مَّعَ اللّٰهِ بَلْ هُمْ قَوْمٌ يَّعْدِلُوْنَ ٦٠
أَمَّنْ جَعَلَ الْأَرْضَ قَرَارًا وَّجَعَلَ خِلٰلَهَآ أَنْهٰرًا وَّجَعَلَ
لَهَا رَوَاسِيَ وَجَعَلَ بَيْنَ الْبَحْرَيْنِ حَاجِزًا ءَاِلٰهٌ مَّعَ اللّٰهِ
بَلْ أَكْثَرُهُمْ لَا يَعْلَمُوْنَ ٦١ أَمَّنْ يُّجِيْبُ الْمُضْطَرَّ إِذَا دَعَاهُ
وَيَكْشِفُ السُّوْٓءَ وَيَجْعَلُكُمْ خُلَفَآءَ الْأَرْضِ ءَاِلٰهٌ مَّعَ اللّٰهِ
قَلِيْلًا مَّا تَذَكَّرُوْنَ ٦٢ أَمَّنْ يَّهْدِيْكُمْ فِيْ ظُلُمٰتِ الْبَرِّ وَ
الْبَحْرِ وَمَنْ يُّرْسِلُ الرِّيٰحَ بُشْرًاۢ بَيْنَ يَدَيْ رَحْمَتِهٖ
ءَاِلٰهٌ مَّعَ اللّٰهِ تَعٰلَى اللّٰهُ عَمَّا يُشْرِكُوْنَ ٦٣ أَمَّنْ يَّبْدَؤُا
الْخَلْقَ ثُمَّ يُعِيْدُهٗ وَمَنْ يَّرْزُقُكُمْ مِّنَ السَّمَآءِ وَالْأَرْضِ
ءَاِلٰهٌ مَّعَ اللّٰهِ قُلْ هَاتُوْا بُرْهَانَكُمْ إِنْ كُنْتُمْ صٰدِقِيْنَ ٦٤
قُلْ لَّا يَعْلَمُ مَنْ فِي السَّمٰوٰتِ وَالْأَرْضِ الْغَيْبَ إِلَّا اللّٰهُ
وَمَا يَشْعُرُوْنَ أَيَّانَ يُبْعَثُوْنَ ٦٥ بَلِ ادّٰرَكَ عِلْمُهُمْ فِي
الْأٰخِرَةِ بَلْ هُمْ فِيْ شَكٍّ مِّنْهَا بَلْ هُمْ مِّنْهَا عَمُوْنَ ٦٦

ع ٨ ٥

منزل ٥

60. ఏమి? ఆకాశములను భూమిని సృష్టించి మీ కొఱకు ఆకాశము నుండి నీరు కురియుంచినట్టి యాతఁడు మేలా! (లేక చిల్లర దైవములు మేలా!) ఆ పిదప మేము నీటిచే ఇంపైన తోఁటలను ఉత్పత్తి చేసితిమి. వాని చెట్లను మొలపించుట మీ వలన కానట్టి పని. ఏమి దేవునితో పాటు మఱొక దైవము గలఁడా? (లేఁడు) కాని వారు మార్గము తప్పిపోవు జనులుగ నున్నారు. 61. ఏమి? భూమిని నివాసయెగ్యముగఁ జేసి దాని మధ్య మధ్య నదులను నిర్మించి అది కదలకుండుటకై పర్వతములను చేసి రెండు సముద్రముల మధ్య అడ్డు నిర్మించినట్టి దేవుఁడు మేలా! (లేక చిల్లర దైవములు మేలా!) ఏమి దేవునితో పాటు మఱొక దైవము గలఁడా? (లేఁడు) కాని వారిలో పెక్కు మందికి తెలియదు. 62. ఏమి? బాధితుఁడు అతని వేఁడుకొన్నపుడు వాని మొఱ నంగీకరించి యాపదను తొలఁగించి మిమ్ము భూమిలో ప్రతినిధులఁగఁ జేయునట్టి వాఁడు మేలా! (లేక చిల్లర దైవములు మేలా!) ఏమి? దేవునితో పాటు మఱొక దైవము గలఁడా? (కాని) మీరు గమనించునది చాల తక్కువ. 63. నేలపైని సముద్రమునందలి అంధకారములలో మీకు మార్గము చూపి తన దయ అనెడు వర్షమునకు పూర్వము సంతోషము గలిగించునట్టి గాలులను పంపునట్టి యాతఁడు మేలా! (లేక చిల్ల దైవములు మేలా!) ఏమి? దేవునితో పాటు మఱొక దైవము గలఁడా! (లేఁడు.) వారు సాటిగ కల్పించు దైవముల కంటె దేవుఁడు చాల గొప్పవాఁడు. 64. ఏమి? తొలుత సృష్టించి మరల దానిని సజీవిగఁ జేయునట్టియు ఆకాశము నుండి భూమి నుండి మీకు ఆహార మొసంగునట్టియు దేవుఁడు మేలా! (లేక చిల్లర దైవములు మేలా!) ఏమి? దేవునితోపాటు మఱొక దైవము గలఁడా? మీరే సంత్యవంతులైనచో ప్రమాణము తీసికొని రండు అని ఓ ముహమ్మదు! పలుకుము. 65. అల్లాః తప్ప, ఆకాశముల లోను భూమిలో నున్న వారెవరును మఱుఁగు విషయము నెఱుంగరు. (1) వారు ఎప్పుడు సజీవులై లేచెదరో వారికి తెలియదు. (2) అని ఓ ప్రవక్త! పలుకుము. 66. పరలోక విషయమును గూర్చి వారి జ్ఞానము శూన్యమై పోయినది. వారికి దానిఁ గూర్చి సందేహ మున్నది. దాని విషయమున వారు అంధులై యున్నారు.

66. బలిద్దా-రక-ఇల్-ముహుమ్-ఫిల్-ఆఖిరతి-బల్-
హుమ్-ఫీ-షిక్కిమ్-మిన్-హా-బల్-హుమ్-మిన్హా-అమూన్.
67. వ-ఖాలల్-లజీన-కఫరూ-అ-ఇజా-కున్నా-తురాబన్-
వ-ఆబాఉనా-అ-ఇన్నా-ల-ముఖ్-రజూన్. 68. లఖద్-
వుఇద్నా-హాజా-నహ్ను-వ-ఆబాఉనా-మిన్-ఖబ్లు-ఇన్-
హాజా-ఇల్లా-అసాతీరుల్-అవ్వలీన్. 69. ఖుల్-సీరూ-ఫిల్-
అర్జి-ఫన్-జురూ-కైఫ-కాన-ఆఖి-బతుల్-ముజ్-రిమీన్.
70. వలా-తహ్-జన్-అలైహిమ్-వలా-తకున్-ఫీ-జైఖిమ్-
మిమ్మా-యమ్-కురూన్. 71. వ-యఖూ-లూన-మతా-
హాజల్-వఅ్దు-ఇన్-కున్తుమ్-సాదిఖీన్. 72. ఖుల్-అసా-
అన్-యకూన-రదిఫ-లకుమ్-బఅ్-జుల్-లజీ-తస్-తఅ్-
జిలూన్. 73. వ-ఇన్న-రబ్బక-లజూ-ఫజ్-లిన్-అలన్నాసి-
వలా-కిన్న-అక్-సరహుమ్-లా-యష్-కురూన్. 74. వ-
ఇన్న-రబ్బక-లయఅ్-లము-మా-తుకిన్ను-సుదూ-
రుహుమ్-వమా-యుఅ్-లినూన్. 75. వమా-మిన్-గాఇ-
బతిన్-ఫిస్-సమాఇ-వల్-అర్-జి-ఇల్లా-ఫి-కితాబిమ్-
ముబీన్. 76. ఇన్న-హాజల్-ఖుర్-ఆన-యఖుస్సు-అలా-
బనీ-ఇస్రా-ఈల-అక్-స-రల్లజీ-హుమ్-ఫీహి-యఖ్-
తలిఫూన్. 77. వ-ఇన్నహూ-ల-హుదన్-వ-రహ్-మతుల్-
లిల్-మూమి-నీన్. 78. ఇన్న-రబ్బక-యఖ్-జీ-బైనహుమ్-
బి-హుక్-మిహీ-వ-హువల్-అజీజుల్-అలీమ్. 79. ఫత-
వక్కల్-అలల్లాహి-ఇన్నక-అలల్-హఖ్-ఖిల్-ముబీన్.



وَقَالَ الَّذِينَ كَفَرُوا أَإِذَا كُنَّا تُرَابًا وَآبَاؤُنَا أَئِنَّا
لَمُخْرَجُونَ ﴿٦٧﴾ لَقَدْ وُعِدْنَا هَٰذَا نَحْنُ وَآبَاؤُنَا مِن
قَبْلُ إِنْ هَٰذَا إِلَّا أَسَاطِيرُ الْأَوَّلِينَ ﴿٦٨﴾ قُلْ سِيرُوا
فِي الْأَرْضِ فَانظُرُوا كَيْفَ كَانَ عَاقِبَةُ الْمُجْرِمِينَ ﴿٦٩﴾
وَلَا تَحْزَنْ عَلَيْهِمْ وَلَا تَكُن فِي ضَيْقٍ مِّمَّا يَمْكُرُونَ ﴿٧٠﴾
وَيَقُولُونَ مَتَىٰ هَٰذَا الْوَعْدُ إِن كُنتُمْ صَادِقِينَ ﴿٧١﴾ قُلْ
عَسَىٰ أَن يَكُونَ رَدِفَ لَكُم بَعْضُ الَّذِي تَسْتَعْجِلُونَ ﴿٧٢﴾
وَإِنَّ رَبَّكَ لَذُو فَضْلٍ عَلَى النَّاسِ وَلَٰكِنَّ أَكْثَرَهُمْ لَا
يَشْكُرُونَ ﴿٧٣﴾ وَإِنَّ رَبَّكَ لَيَعْلَمُ مَا تُكِنُّ صُدُورُهُمْ وَمَا
يُعْلِنُونَ ﴿٧٤﴾ وَمَا مِنْ غَائِبَةٍ فِي السَّمَاءِ وَالْأَرْضِ إِلَّا فِي
كِتَابٍ مُّبِينٍ ﴿٧٥﴾ إِنَّ هَٰذَا الْقُرْآنَ يَقُصُّ عَلَىٰ بَنِي
إِسْرَائِيلَ أَكْثَرَ الَّذِي هُمْ فِيهِ يَخْتَلِفُونَ ﴿٧٦﴾ وَإِنَّهُ
لَهُدًى وَرَحْمَةٌ لِّلْمُؤْمِنِينَ ﴿٧٧﴾ إِنَّ رَبَّكَ
يَقْضِي بَيْنَهُم بِحُكْمِهِ ۚ وَهُوَ الْعَزِيزُ الْعَلِيمُ ﴿٧٨﴾
فَتَوَكَّلْ عَلَى اللَّهِ ۖ إِنَّكَ عَلَى الْحَقِّ الْمُبِينِ ﴿٧٩﴾



67. "ఏమి? మేమును మా తాతముత్తాలును మట్టిలో కలిసి మట్టియై పోయి నపుడు మరల లేపఁబడుదుమా! 68. దీనికి పూర్వము కూడ మాకు ఘా తాతముత్తాతలకు ఇటులే వాగ్దానము చేయఁబడుచు వచ్చెను. ఇవి పూర్వికుల నుండి వచ్చుచున్న నిరాధారమైన మాటలు మాత్రమే" అని అవిశ్వాసులు పలికిరి. 69. "మీరు భూమిలో తిరిగి చూడుఁడు. పాపాత్ముల గతి యేమాయెనో!" అని ఓ ప్రవక్త! పలుకుము. 70. నీవు వారినిఁ గూర్చి దుఃఖ పడకుము. వారు పన్ను కుట్రలకు నీవు కష్టపడకుము. 71. మీరు సత్యవంతు లైనచో ఈ వాగ్దానము ఎప్పుడు నెఱవేరునని వారు పలుకుదురు. 72. మీరు దేనిఁ గూర్చి తొందర పడుచున్నారో దానిలో కొంత భాగము బహుశ మిమ్ము సమీపించినది కాఁబోలు అని ఓ ప్రవక్త! పలుకుము. 73. నిశ్చయముగ నీ ప్రభువు ప్రజలపై చాల అనుగ్రహము గలవాఁడు. కాని వాలో పెక్కురు కృతజ్ఞత చూపరు. 74. వారి హృదయములలో దాఁగి యున్నదియు వారు వెల్లడించు నదియు నీ ప్రభునకు బాగుగ తెలియును. 75. స్పష్టమైన గ్రంథములో లేనిది యెద్దియు, భూమ్యాకాశములలో మఱుఁగుపడి లేదు. 76. నిశ్చయముగ ఈ ఖురాను ఇస్రాయీలియులు వివాదించు పెక్కు విషయములఁగూర్చి వారికి (వాస్తవము) తెలుపు చున్నది. 77. నిశ్చయముగ అది విశ్వాసులకు సన్మార్గముగను దయగ నున్నది. 78. నిశ్చయముగ నీ ప్రభువు తన యాజ్ఞచే వారి మధ్య తీర్పు చేయును. అతఁడు సర్వ శక్తుఁడు. సర్వము తెలిసినవాఁడు. 79. కావున నీవు అల్లాఃపై ఆధారపడి యుండుము. నిశ్చయముగ నీవు స్పష్టమైన సత్యమైన మార్గమందున్నావు.

80. ఇన్నక-లాతుస్-మిడేల్-మౌతా-వలా-తుస్-మిడేస్-సేమ్మద్-దుతేఅ-ఇజా-వల్లౌ-ముద్-బిరీన్. 81. వమా-అన్త-బి-హాదిల్-ఉమ్‌యి-తేన్-జలా-లతిహిమ్-ఇన్-తుస్-మిఉ-ఇల్లా-మన్-యూమిను-బి-ఆయాతినా-ఫ-హుమ్-ముస్-లిమూన్. 82. వ-ఇజా-వఖే-అల్-ఖౌలు-అలైహిమ్-అఖ్-రజ్నా-లహుమ్-దాబ్బ-తమ్-మినల్-అర్‌జి-తుకల్లిము-హుమ్-అన్నన్-నాస-కానూ-బి-ఆయా-తినా-లా-యూఖీ-నూన్. 83. వ-యౌమ-నహ్-షురు-మిన్-కుల్లి-ఉమ్మతిన్-ఫౌజమ్-మిమ్మన్-యు-కజ్-జేబు-బి-ఆయా-తినా-ఫ-హుమ్-యూజే-ఊన్. 84. హత్తా-ఇజా-జాఊ-ఖాల-అకజ్-జేబ్‌తుమ్-బి-ఆయాతీ-వలమ్-తుహీతూ-బిహా-ఇల్మన్-అమ్మా జా-కున్తుమ్-తఅ్-మలూన్. 85. వ-వఖే-అల్-ఖౌలు-అలైహిమ్-బిమా-జలమూ-ఫ-హుమ్-లాయన్-తిఖూన్. 86. అలమ్-యరౌ-అన్నా-జఅల్-నల్-లైల-లి-యస్-కునూ-ఫీహి-వన్-నహార-ముబ్-సేరన్. ఇన్న-ఫీ-జాలిక-ల-ఆయాతిల్-లి-ఖౌమిన్-యూమినూన్. 87. వ-యౌమ-యున్-ఫఖు-ఫిస్-సూరి-ఫ-ఫజేఅ-మన్-ఫిస్-సమా-వాతి-వమన్-ఫిల్-అర్‌జి-ఇల్లా-మన్-షా-అల్లాహు-వకుల్లున్-అతౌహు-దాఖిరీన్. 88. వ-తరల్-జిబాల-తహ్-సబుహా-జామి-దతన్-వహియ-తముర్రు-మర్రస్-సహాబి. సున్-అల్లా-హిల్-లజీ-అత్-ఖన-కుల్ల-షైఇన్ ఇన్నహూ-ఖబీరుమ్-బిమా-తఫ్-అలూన్.

امن خلق ٢٠ ٣٨٥ النمل ٢٧

انك لا تسمع الموتى ولا تسمع الصم الدعاء اذا 13
ولوا مدبرين ﴿٨٠﴾ وما انت بهدى العمى عن ضللتهم
ان تسمع الا من يؤمن بايتنا فهم مسلمون ﴿٨١﴾ و
اذا وقع القول عليهم اخرجنا لهم دابة من الارض
تكلمهم ان الناس كانوا بايتنا لا يوقنون ﴿٨٢﴾ و ع ٦ ٢
يوم نحشر من كل امة فوجا ممن يكذب
بايتنا فهم يوزعون ﴿٨٣﴾ حتى اذا جاءو قال اكذبتم
بايتى ولم تحيطوا بها علما اماذا كنتم تعملون ﴿٨٤﴾
ووقع القول عليهم بما ظلموا فهم لا ينطقون ﴿٨٥﴾
الم يروا انا جعلنا اليل ليسكنوا فيه والنهار مبصرا
ان فى ذلك لايت لقوم يؤمنون ﴿٨٦﴾ ويوم ينفخ
فى الصور ففزع من فى السموت ومن فى الارض
الا من شاء الله وكل اتوه داخرين ﴿٨٧﴾ وترى الجبال
تحسبها جامدة وهى تمر مر السحاب صنع الله
الذى اتقن كل شىء انه خبير بما تفعلون ﴿٨٨﴾

منزل ٥

80. నీవు మృతులకు వినిపింప లేవు. చెవిటివారు వీఁపు చూపి మరలిపోయినపుడు నీ పిలుపును వినిపించ లేవు. 81. నీవు అంధులను దుర్మార్గమునుండి తొలఁగించి వారికి సన్మార్గము చూపఁజాలవు. ఎవరు మా సూచనలను విశ్వసించి విధేయులై యున్నారో వారికి మాత్రము నీవు వినిపింపఁ గలవు. 82. వారిఁగూర్చి యున్న వాగ్దానము పూర్తి కానున్నపుడు వారి కొఱకు ఒక జంతువును భూమినుండి సృష్టింతుము. అది వారితో మాట లాడును. "ప్రజలు మా సూచనలను నమ్మకుండ ఉండిరి" అని పలుకును. 83. ప్రతి జాతిలో నెవరు మా సూచనలను తిరస్కరించిరో వారిలో నొక్కొక్క సమూహమును సమకూర్చు దినమందు వారందఱు ఆఁపఁబడుదురు. 84. తుదకు వారు వచ్చి చేరునపుడు "ఏమి మీరు నా సూచనలను తిరస్కరించితిరా! మీరు వానిని సంపూర్ణముగ తెలిసికొనక పోయితిరి. ఏమి మీరు చేయుచుంటిరి" అని దేవుఁడు పలుకును. 85. వారు దుష్టకార్యములు చేయుచుండి నందువలన వారిఁగూర్చియున్న వాగ్దానము పూర్తి యాయెను. కావున వారు మాటలాడ లేరు. 86. ప్రజలు విశ్రాంతి నొందుటకు రాత్రిని, చూచుటకు పగటిని, మేము చేసినది వారు చూడరా! విశ్వసించునట్టి జనులకు ఇందు నిశ్చయముగ సూచనలు గలవు. 87. కొమ్ము ఊఁదఁబడు దినమందు దేవుఁడు కోరినవారు తప్ప ఆకాశములలోను భూమిలోనున్న వారందఱు భీతి చెందుదురు. మఱియు అందఱును ఆతనియొద్దకు వినయముతో వత్తురు. 88. నీవు పర్వతములను చూచి అవి కదలవు అని తలఁచు చున్నావు. కాని అవి మేఘములు ఎగిరి పోవు నట్లు ఎగురుచు తిరుగును. ఇది ప్రతి వస్తువును గట్టిగఁజేసినట్టి దేవునిపని. మీరు చేయుపన్నులన్నియు నిశ్చయముగ ఆతనికి తెలియును.

89. మన్-జాఅ-బిల్-హసనతి-ఫలహూ-ఖైరుమ్-మిన్హా-
వ-హుమ్-మిన్-ఫజెఇన్-యౌ-మఇ-జిన్-ఆమినూన్. 90.
వ-మన్-జాఅ-బిస్-సయ్యి-అతి-ఫ-కుబ్బత్-వుజూహు-
హుమ్-ఫిన్నారి-హల్-తుజ్-జౌన-ఇల్లా-మాకున్-తుమ్-
తఅ్-మలూన్. 91. ఇన్నమా-ఉమిర్తు-అన్-అఅ్-బుద-
రబ్బ-హాజీ-హిల్-బల్-దతిల్లజీ-హ(ర్రమహా-వ-లహూ-
కుల్లు-షైఇన్-వ-ఉమిర్తు-అన్-అకూన-మినల్-ముస్-
లిమీన్. 92. వ-అన్-అత్-లువల్-ఖుర్-ఆన-ఫ-మనిహ్-
తదా-ఫ-ఇన్నమా-యహ్-తదీ-లి-నఫ్-సిహీ-వ-మన్-జల్ల-
ఫ-ఖుల్-ఇన్నమా-అనా-మినల్-మున్-జిరీన్. 93. వ-
ఖులిల్-హమ్దు-లిల్లాహి-స-యురీకుమ్-ఆయాతిహీ-ఫ-
తఅ్-రిఫూనహా-వమా-రబ్బుక-బి-గాఫిలిన్-అమ్మా-తఅ్-
మలూన్.

امن خلق ۲۰ ۳۸۶ القصص ۲۸

مَنْ جَآءَ بِالْحَسَنَةِ فَلَهٗ خَيْرٌ مِّنْهَا ۚ وَهُمْ مِّنْ فَزَعٍ يَّوْمَئِذٍ
اٰمِنُوْنَ ﴿۸۹﴾ وَمَنْ جَآءَ بِالسَّيِّئَةِ فَكُبَّتْ وُجُوْهُهُمْ فِى النَّارِ ؕ هَلْ
تُجْزَوْنَ اِلَّا مَا كُنْتُمْ تَعْمَلُوْنَ ﴿۹۰﴾ اِنَّمَآ اُمِرْتُ اَنْ اَعْبُدَ رَبَّ هٰذِهِ
الْبَلْدَةِ الَّذِىْ حَرَّمَهَا وَلَهٗ كُلُّ شَىْءٍ ۫ وَّاُمِرْتُ اَنْ اَكُوْنَ مِنَ
الْمُسْلِمِيْنَ ﴿۹۱﴾ وَاَنْ اَتْلُوَا الْقُرْاٰنَ ۚ فَمَنِ اهْتَدٰى فَاِنَّمَا يَهْتَدِىْ لِنَفْسِهٖ ۚ
وَمَنْ ضَلَّ فَقُلْ اِنَّمَآ اَنَا مِنَ الْمُنْذِرِيْنَ ﴿۹۲﴾ وَقُلِ الْحَمْدُ لِلّٰهِ
سَيُرِيْكُمْ اٰيٰتِهٖ فَتَعْرِفُوْنَهَا ؕ وَمَا رَبُّكَ بِغَافِلٍ عَمَّا تَعْمَلُوْنَ ﴿۹۳﴾ ع

سُوْرَةُ الْقَصَصِ مَكِّيَّةٌ وَّهِىَ ثَمَانٌ وَّثَمَانُوْنَ اٰيَةً وَّتِسْعُ رُكُوْعَاتٍ

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

طٰسٓمّٓ ﴿۱﴾ تِلْكَ اٰيٰتُ الْكِتٰبِ الْمُبِيْنِ ﴿۲﴾ نَتْلُوْا عَلَيْكَ مِنْ نَّبَاِ
مُوْسٰى وَفِرْعَوْنَ بِالْحَقِّ لِقَوْمٍ يُّؤْمِنُوْنَ ﴿۳﴾ اِنَّ فِرْعَوْنَ
عَلَا فِى الْاَرْضِ وَجَعَلَ اَهْلَهَا شِيَعًا يَّسْتَضْعِفُ طَآئِفَةً
مِّنْهُمْ يُذَبِّحُ اَبْنَآءَهُمْ وَيَسْتَحْىٖ نِسَآءَهُمْ ؕ اِنَّهٗ كَانَ مِنَ
الْمُفْسِدِيْنَ ﴿۴﴾ وَنُرِيْدُ اَنْ نَّمُنَّ عَلَى الَّذِيْنَ اسْتُضْعِفُوْا
فِى الْاَرْضِ وَنَجْعَلَهُمْ اَئِمَّةً وَّنَجْعَلَهُمُ الْوٰرِثِيْنَ ﴿۵﴾

منزل ۵

### *సూరయె ఖసస్, మక్కీ, రుకూ-9, ఆయతెఁ-88*

బిస్మిల్లా-హిర్రహ్మా-నిర్రహీమ్

1. తాసీమ్-మీమ్. 2. తిల్క-ఆయాతుల్-కితాబిల్-
ముబీన్-నత్లూ-అలైక-మిన్-నబఇ-మూసా-వ-ఫిర్-ఔన-
బిల్-హఖ్ఖి-లి-ఖౌమిన్-యూమినూన్. 4. ఇన్న-ఫిర్-
ఔన-అలా-ఫిల్-అర్జి-వ-జఅల-అహ్లహా-షియ-అన్-
యస్-తజ్-ఇఫు-తాఇ-ఫతమ్-మిన్-హుమ్-యుజ బ్-
బిహు-అబ్నా-అహుమ్-వ-యస్-తహ్-ఈ-నిసా-అహుమ్.
ఇన్నహూ-కాన-మినల్-ముఫ్-సిదీన్. 5. వ-నురీదు-అన్-
నమున్న-అలల్-లజీనస్-తుజ్-ఇఫూ-ఫిల్-అర్జి-వ-
నజ్-అల-హుమ్-అ-ఇమ్మ-తన్-వ-నజ్-అల-హుముల్-
వారిసీన్.

89. ఎవరు పుణ్యము చేసి వత్తురో వారికి దానికంటె శ్రేష్ఠ మైనది లభించును. వారు ఆ దినమున భయములేక
సురక్షితముగ నుందురు. 90. ఎవరు పాపము చేసి వత్తురో వారు నరకాగ్నిలో బోరగిల వేయఁబడుదురు" మీరు
చేయుచున్న కర్మల ఫలితమే మీరు పొందుచున్నారు. (అని చెప్పఁబడును.) 91. ఈ పురమునకు గౌరవము నొసంగి
నట్టియు దానికి ప్రభువు అగు నట్టియు దేవుని నారాధించునట్లు నాకు ఆజ్ఞ అయినది. ప్రతి వస్తువును ఆతనిదే. నేను
విధేయుఁడనై యుండుటకును, 92. ఖురాను పఠించి వినిపించుటకును నాకు ఆజ్ఞ అయినది. కావున ఎవఁడు
సన్మార్గమునకు వచ్చునో వాఁడు తన మేలు కొఱకే సన్మార్గమునకు వచ్చును. ఎవఁడు దుర్మార్గుఁడుగ నుండునో
(వానితో) "నేను భయపెట్టునట్టి ప్రవక్తలలో చేరిన వాఁడను" అని ఓ ప్రవక్తా! పలుకుము. 93. అల్లాఃకే సర్వస్తోత్రములు.
ఆతఁడు శీఘ్రముగనే తన సూచనలను మీకు చూపును. కావున మీరు వానిని తెలిసికొందురు. నీ ప్రభువు మీరందఱు
చేయు అన్ని కర్మముల విషయమున అజాగ్రత్తగా లేఁడు అని పలుకుము.

సూరయె ఖసస్ 28 మకీయ 88 వాక్యములు

అమిత దయాళువును ప్రేమించువాఁడు నగు అల్లాః పేర.

1. తా-సీమ్-మీమ్. 2. ఇవి స్పష్టమైన గ్రంథము వాక్యములు. 3. విశ్వాసముగల ప్రజల ప్రయోజనమునకై
మూసా మఱియు ఫిరౌను యొక్క వాస్తవమైన వృత్తాంతములో కొంత నీకు వినిపించు చున్నారము. 4. ఫిరౌను
(మిసరు) దేశములో చాల గర్వము వహించి యుండెను. అందలి జనులను పలు తెగఁజేసి యుండెను. అందునొక
తెగవారిని బలహీనులఁజేసి వారి పుత్రులను వధించుచుండెను. వారి స్త్రీలను బ్రతుకనిచ్చు చుండెను. నిశ్చయముగ
ఆతఁడు చాల కీడు కల్గించుచుండెను. 5. దేశములో బలహీనులుగ నున్న వారికి మేలు చేయవలెననియు, వారిని
నాయకులఁగఁ జేయవలెననియు, వారిని వారసులఁగఁ జేయవలెననియు,

6. వ-నుమక్కిన-లహుమ్-ఫిల్-అర్జి-వ-నురియ-ఫిర్-జౌన-వ-హామాన-వ-జునూ-దహుమా-మిన్-హుమ్-మాకానూ-యహ్-జరూన్. 7. వ-ఔహైనా-ఇలా-ఉమ్మి-మూసా-అన్-అర్జి-ఈహి-ఫ-ఇజా-ఖిఫ్తి-తలైహి-ఫ-అల్ఖీహి-ఫిల్-యమ్మి-వలా-తఖాఫీ-వలా-తహ్-జనీ-ఇన్నా-రాద్దూహు-ఇలైకి-వ-జాఇలూహు-మినల్-ముర్-సలీన్. 8. ఫల్-తఖతహూ-ఆలు-ఫిర్-జౌన-లి-యకూన-లహుమ్-అదువ్వన్-వ-హజనన్. ఇన్న-ఫిర్-జౌన-వ-హామాన-వ-జునూద-హుమా-కానూ-ఖాతి-ఈన్. 9. వ-ఖాలతిమ్-రఅతు-ఫిర్-ఔన-ఖుర్రతు-ఐనిల్-లీ-వలక. లా-తఖ్-తులూహు-అసా-అన్-యన్-ఫ-అనా-ఔ-నత్-తఖి-జహూ-వల-దన్-వహుమ్-లా-యష్-ఉరూన్. 10. వ-అస్-బహ-పుఆదు-ఉమ్మి-మూసా-ఫారి-గన్.ఇన్-కాదత్-ల-తుబ్దీ-బిహీ-లౌలా-అర్-రబత్నా-అలా-ఖల్బిహా-లి-తకూన-మినల్-మూమినీన్. 11. వ-ఖాలత్-లి-ఉఖ్-తిహీ-ఖుస్సీహి-ఫ-బసు-రత్బిహీ-అన్-జును-బిన్-వహుమ్-లా-యష్-ఉరూన్. 12. వ-హర్రమ్నా-అలైహిల్-మరాజిఅ-మిన్-ఖబ్లు-ఫ-ఖాలత్-హల్-అదుల్లు-కుమ్-అలా-అహ్లి. బైతిన్-యక్-ఫులూనహూ-లకుమ్-వహుమ్-లహూ-నాసి-హూన్. 13. ఫ-రద-ద్నాహు-ఇలా-ఉమ్మిహీ-కై-తఖర్ర-ఐనుహా-వలా-తహ్జన-వలి-తఅ్-లమ. అన్న-వఅ్-దల్లాహి-హఖ్ఖున్-వ-లాకిన్న-అక్-సరహుమ్-లా-యఅ్-లమూన్.

امن خلق ٢٠ ٣٨٧ القصص ٢٨

وَنُمَكِّنَ لَهُمْ فِي الْأَرْضِ وَنُرِيَ فِرْعَوْنَ وَهَامَانَ وَجُنُودَهُمَا مِنْهُمْ مَا كَانُوا يَحْذَرُونَ ﴿٦﴾ وَأَوْحَيْنَا إِلَىٰ أُمِّ مُوسَىٰ أَنْ أَرْضِعِيهِ ۖ فَإِذَا خِفْتِ عَلَيْهِ فَأَلْقِيهِ فِي الْيَمِّ وَلَا تَخَافِي وَلَا تَحْزَنِي ۖ إِنَّا رَادُّوهُ إِلَيْكِ وَجَاعِلُوهُ مِنَ الْمُرْسَلِينَ ﴿٧﴾ فَالْتَقَطَهُ آلُ فِرْعَوْنَ لِيَكُونَ لَهُمْ عَدُوًّا وَحَزَنًا ۗ إِنَّ فِرْعَوْنَ وَهَامَانَ وَجُنُودَهُمَا كَانُوا خَاطِئِينَ ﴿٨﴾ وَقَالَتِ امْرَأَتُ فِرْعَوْنَ قُرَّتُ عَيْنٍ لِي وَلَكَ ۖ لَا تَقْتُلُوهُ عَسَىٰ أَنْ يَنْفَعَنَا أَوْ نَتَّخِذَهُ وَلَدًا وَهُمْ لَا يَشْعُرُونَ ﴿٩﴾ وَأَصْبَحَ فُؤَادُ أُمِّ مُوسَىٰ فَارِغًا ۖ إِنْ كَادَتْ لَتُبْدِي بِهِ لَوْلَا أَنْ رَبَطْنَا عَلَىٰ قَلْبِهَا لِتَكُونَ مِنَ الْمُؤْمِنِينَ ﴿١٠﴾ وَقَالَتْ لِأُخْتِهِ قُصِّيهِ ۖ فَبَصُرَتْ بِهِ عَنْ جُنُبٍ وَهُمْ لَا يَشْعُرُونَ ﴿١١﴾ وَحَرَّمْنَا عَلَيْهِ الْمَرَاضِعَ مِنْ قَبْلُ فَقَالَتْ هَلْ أَدُلُّكُمْ عَلَىٰ أَهْلِ بَيْتٍ يَكْفُلُونَهُ لَكُمْ وَهُمْ لَهُ نَاصِحُونَ ﴿١٢﴾ فَرَدَدْنَاهُ إِلَىٰ أُمِّهِ كَيْ تَقَرَّ عَيْنُهَا وَلَا تَحْزَنَ وَلِتَعْلَمَ أَنَّ وَعْدَ اللَّهِ حَقٌّ وَلَٰكِنَّ أَكْثَرَهُمْ لَا يَعْلَمُونَ ﴿١٣﴾ ع

منزل ٥

6. వారికి దేశములో అధికారము నొసంగవలెననియు, ఫిరౌను హామానులును వారి సైన్యములును దేనికి భయపడుచుండిరో దానిని ఇస్రాయీలీయుల మూలమున వారికి చూపవలెననియు, మేము కోరుచున్నారము. 7. "మేము, మూసా తల్లికి, నీవు మూసాకు పాలిచ్చు చుండుము. మరల అతని విషయమున నీకు భయము గలిగినచో అతనిని నదిలో పడవేయుము. నీవు భయపడవలదు. మఱియు దుఃఖపడ వలదు. మేము తిరిగి అతనిని నీకడకుఁ జేర్పుదుము. అతనిని ప్రవక్తగ నియమింతుము" అని సందేశము పంపితిమి. 8. ఆ పిదప ఫిరౌను వారలు, తుదకు మూసా తమకు శత్రువుగను దుఃఖమునకు కారణముగను అగుటకు అతని నెత్తికొనిరి. నిశ్చయముగ ఫిరౌను హామానులు వారి సైనికులు చాల పొరపాటు పడిన వారలైరి. 9. ఫిరౌను భార్య "ఈతఁడు నాకును నీకును కన్నుల పండువగ నున్నాఁడు. ఈతని వధింపకుఁడు. బహుశ ఈతఁడు మాకు పనికి వచ్చును. లేదా మేము ఈతనిని పుత్రునిఁగ గ్రహింప వచ్చును" అని పలికెను. వారికి దీని ఫలితము తెలియకుండెను. 10. మూసా తల్లియొక్క మనస్సు నిలుకడలేక చలింపసాగెను. ఆమె నమ్మకము గలిగి యుండుటకై మేము ఆమె మనస్సు బంధింపక యుండినచో ఆమె మూసా విషయమును బయలు పెట్టుటకు సమీపించెను. 11. ఆమె మూసా అక్కతో "నీవు పోయి అతని జాడ తీయుము' అని పలికెను. కావున ఆమె మూసాను దూరము నుండి చూచెను. అది వారికి తెలియకుండెను. 12. మేము దీనికి ముందే దాదులను ఆయన కొఱకు నిషేధించి యుంచితిమి. కావున ఆమె "మీ కొఱకు అతనిని పోషించి అతని మేలు కోరునట్టి ఒక యింటి వారిని మీకు తెలుపుదునా!" అని పలికెను. 13. మరల అతని తల్లి కన్నులు చల్లపడుటకు తిరిగి మేము అతనిని ఆమె కడకు చేర్చితిమి. కాని పెక్కు మందికి తెలియదు.

14. వ-లమ్మా-బలగ-అషుద్దహూ-వస్-తవా-ఆతైనాహు-
హుక్మన్-వ-ఇల్మన్-వ-కజాలిక-నజ్-జీల్-ముహ్-సినీన్.
15. వ-దఖ-లల్-మదీనత-అలా-హీని-గఫ్-లతిమ్-మిన్-
అహ్-లిహాఫ-వ-జద-ఫీహా-రజులైని-యఖ్-తతి-లాని-
హాజా-మిన్-షీ-అతిహీ-వ-హాజా-మిన్-అదువ్విహీ-ఫస్-
తగా-సహుల్-లజీ-మిన్-షీ-అతిహీ-అలల్-లజీ-మిన్-
అదువ్విహీ-ఫ-వకజహూ-మూసా-ఫ-ఖజా-అలైహి-ఖాల-
హాజా-మిన్-అమలిష్-షైతాని, ఇన్నహూ-అదువ్వుమ్-
ముజిల్లుమ్-ముబీన్. 16. ఖాల-రబ్బి-ఇన్నీ-జలమ్తు-
నఫ్సీ-ఫగ్-ఫిర్‌లీ-ఫ-గఫర-లహూ. ఇన్నహూ-హువల్-
గఫూరుర్- రహీమ్. 17. ఖాల-రబ్బి-బిమా-అన్-అమ్త-
అలయ్యా-ఫలన్-అకూన-జహీరల్-లిల్-ముజ్-రిమీన్.
18. ఫ-అస్-బహ-ఫిల్-మదీనతి-ఖాఇ-ఫన్-యత-రఖ్-
ఖబు-ఫ-ఇజల్-లజీస్-తన్-సేరహూ-బిల్-అమ్సి-యస్-
తస్-రిఖుహూ. ఖాల-లహూ-మూసా-ఇన్నక-ల-
గవియ్యుమ్-ముబీన్. 19. ఫలమ్మా-అన్-అరాద-అన్-
యబ్-తిష-బిల్లజీ-హువ-అదువ్వుల్-లహుమా-ఖాల-
యా-మూసా-అతు-రీదు-అన్-తఖ్-తులనీ-కమా-ఖతల్త-
నఫ్-సమ్-బిల్-అమ్సి-ఇన్-తురీదు-ఇల్లా అన్‌తకూన-
జబ్బారన్-ఫిల్-అర్‌జి-వమా-తురీదు-అన్-తకూన-
మినల్-ముస్-లిహీన్. 20. వ-జాఅ-రజు-లుమ్-మిన్-
అఖ్-సల్-మదీనతి-యస్‌ఆ-ఖాల-యా-మూసా-ఇన్నల్-
మలఅ-యా-తమిరూన-బిక-లి-యఖ్-తులూక-ఫఖ్‌రుజ్-
ఇన్నీ-లక-మినన్-నాసిహీన్.

امن خلق ۲۰ ۳۸۸ القصص ۲۸

وَلَمَّا بَلَغَ اَشُدَّهٗ وَاسْتَوٰٓى اٰتَيْنٰهُ حُكْمًا وَّعِلْمًا ؕ وَكَذٰلِكَ
نَجْزِى الْمُحْسِنِيْنَ ⑭ وَدَخَلَ الْمَدِيْنَةَ عَلٰى حِيْنِ غَفْلَةٍ مِّنْ
اَهْلِهَا فَوَجَدَ فِيْهَا رَجُلَيْنِ يَقْتَتِلٰنِ هٰذَا مِنْ شِيْعَتِهٖ وَهٰذَا
مِنْ عَدُوِّهٖ ۚ فَاسْتَغَاثَهُ الَّذِىْ مِنْ شِيْعَتِهٖ عَلَى الَّذِىْ مِنْ
عَدُوِّهٖ ۙ فَوَكَزَهٗ مُوْسٰى فَقَضٰى عَلَيْهِ قَالَ هٰذَا مِنْ عَمَلِ الشَّيْطٰنِ ؕ
اِنَّهٗ عَدُوٌّ مُّضِلٌّ مُّبِيْنٌ ⑮ قَالَ رَبِّ اِنِّىْ ظَلَمْتُ نَفْسِىْ فَاغْفِرْ لِىْ
فَغَفَرَ لَهٗ ؕ اِنَّهٗ هُوَ الْغَفُوْرُ الرَّحِيْمُ ⑯ قَالَ رَبِّ بِمَآ اَنْعَمْتَ عَلَىَّ
فَلَنْ اَكُوْنَ ظَهِيْرًا لِّلْمُجْرِمِيْنَ ⑰ فَاَصْبَحَ فِى الْمَدِيْنَةِ خَآئِفًا
يَّتَرَقَّبُ فَاِذَا الَّذِى اسْتَنْصَرَهٗ بِالْاَمْسِ يَسْتَصْرِخُهٗ ؕ قَالَ
لَهٗ مُوْسٰٓى اِنَّكَ لَغَوِىٌّ مُّبِيْنٌ ⑱ فَلَمَّآ اَنْ اَرَادَ اَنْ يَّبْطِشَ
بِالَّذِىْ هُوَ عَدُوٌّ لَّهُمَا ۙ قَالَ يٰمُوْسٰٓى اَتُرِيْدُ اَنْ تَقْتُلَنِىْ
كَمَا قَتَلْتَ نَفْسًا بِالْاَمْسِ ۖ اِنْ تُرِيْدُ اِلَّآ اَنْ تَكُوْنَ جَبَّارًا
فِى الْاَرْضِ وَمَا تُرِيْدُ اَنْ تَكُوْنَ مِنَ الْمُصْلِحِيْنَ ⑲ وَجَآءَ
رَجُلٌ مِّنْ اَقْصَا الْمَدِيْنَةِ يَسْعٰى ؗ قَالَ يٰمُوْسٰٓى اِنَّ الْمَلَاَ
يَاْتَمِرُوْنَ بِكَ لِيَقْتُلُوْكَ فَاخْرُجْ اِنِّىْ لَكَ مِنَ النّٰصِحِيْنَ ⑳

منزل ۵

14. మూసా, తాను యుక్త వయస్సునకు వచ్చి పరిపూర్ణుఁడు కాఁగా మేము అతనికి జ్ఞానమును విద్యయు నొసంగితిమి. ఇటులే మేము సత్కర్మలకు ప్రతిఫల మొసంగు చున్నారము. 15. అతఁడు నగరమందు అందలి ప్రజలకు మెలఁకువ లేకున్నపుడు ప్రవేశించెను. అపుడు ఒండొరులతో పోరాడుకొను చున్న ఇద్దఱు మనుష్యులను చూచెను. అందొకఁడు తన తెగకు సంబంధించిన వాఁడు. మఱొకఁడు అతని శత్రువులకు చేరిన వాఁడు. అతని తెగకు చేరిన వాఁడు మూసాను "అతని శత్రువునకు విరోధముగ తనకు సహాయపడుము" అని కోరెను. ఆ పిదప మూసా తన శత్రువును ఒక గ్రుద్దు గ్రుద్ది వానిని కడతేర్చెను. (అపుడు) మూసా "ఇది సైతాను పని యాయెను. నిశ్చయముగ సైతాను స్పష్టముగ దారి తప్పించు శత్రువుగ నున్నాఁడు" అని పలికెను. 16. "ఓ నా ప్రభువా! నాచే పొరపాటాయెను. కావున నన్ను క్షమింపుము" అని మూసా వేఁడు కొనఁగా దేవుఁడు ఆయనను క్షమించెను. నిశ్చయముగ అతఁడే క్షమించు వాఁడు, దయగలవాఁడు. 17. "ఓ నా ప్రభువా! నీవు నాకు పెక్కు మేళ్లు చేసి యున్నావు. కాఁబట్టి ఇఁక మీఁద నేను పాపత్ములకు తోడుపడను" అని మూసా విన్నవించెను. 18. మరల మూసా, నగరములో భయపడుచు వేచుచు ఉదయమున లేచెను అపుడే నిన్నటి దినము అతనితో సహాయము కోరిన వాఁడే తిరిగి అతనిని (సహాయమునకు) పిలువ సాగెను. అపుడు అతనితో "నీవు నిశ్చయముగ స్పష్టమైన దుర్మార్గుఁడవుగ నున్నావు" అని మూసా పలికెను. 19. ఆ పిదప మూసా తమ ఇద్దఱికి శత్రువుగ నున్న వానిని చేతితో పట్టుకొనఁబోగా "ఓ మూసా! ఏమి నిన్న ఒక మనుష్యుని చంపినట్లు నన్ను కూడ చంప పూనుచున్నావా! నీవు దేశములో దౌర్జన్యము చేయవలెనని మాత్రము కోరుచున్నావు. నీవు సవరించుటను కోరుట లేదు" అని పలుక సాగెను. 20. పురము చివరి నుండి ఒక మనుష్యుఁడు పరుగెత్తుకు వచ్చి "ఓ మూసా! సభవారు నీ విషయమై నిన్ను వధింపవలెనని యోచనలు చేయు చున్నారు. కావున నీవు వెళ్లి పొమ్ము. నేనునీ మేలు కోరుచున్నాను" అని పలికెను.

21. ఫ-ఖరజ-మిన్‌హా-ఖాఇఫన్-యత-రఖ్ఖే-ఖబు-ఖాల-రబ్బి-నజ్-జినీ-మినల్-ఖౌమిజ్-జాలిమీన్. 22. వ-లమ్మా-తవజ్జహ-తిల్ ఖాఅ-మద్యన-ఖాల-అసా-రబ్బీ-అన్-యహ్-దియనీ-సవా-అస్-సబీల్. 23. వలమ్మా-వరద-మాఅ-మద్యన-వజద-అలైహి-ఉమ్మతమ్-మినన్-నాసి-యస్-ఖూన. వ-వజద-మిన్-దూని-హిముమ్-రఅ-త్రైని-తజూ-దాని-ఖాల-మా-ఖత్-బుకుమా. ఖాలతా-లా-నస్ఖీ-హత్తా-యుస్-దిరర్-రితేఉ.వ-అబూనా-షై-ఖున్-కబీర్. 24. ఫ-సఖా-లహుమా-సుమ్మ-తవల్లా-ఇలజ్-జిల్లి-ఫ-ఖాల-రబ్బి-ఇన్నీ-లిమా-అన్-జల్త-ఇలయ్య-మిన్-ఖైరిన్-ఫఖీర్. 25. ఫ-జా-అత్‌హు-ఇహ్దాహుమా-తమ్‌షీ-అలస్-తిహ్-యా-ఇన్-ఖాలత్-ఇన్న-అబీ-యద్-ఊక-లియజ్-జియక-అజ్‌ర-మాసఖైత-లనా. ఫలమ్మా-జాఅహూ-వ-ఖస్స-అలైహిల్-ఖసస-ఖాల-లా-తఖఫ్-నజౌత-మినల్-ఖౌమిజ్-జాలిమీన్. 26. ఖాలత్-ఇహ్‌దా-హుమా-యా-అబతిస్-తాజిర్-హు-ఇన్న-ఖైర-మనిస్-తాజర్-తల్-ఖవియ్యుల్-అమీన్. 27. ఖాల-ఇన్నీ-ఉరీదు-అన్-ఉన్-కిహక-ఇహ్-దబ్-నతయ్య-హాత్రైని-అలా-అన్-తాజు-రనీ-సమానియ-హిజ-జిన్-ఫ-ఇన్-అత్-మమ్‌త -అష్‌రన్-ఫ-మిన్-ఇన్‌దిక-వ-మా-ఉరీదు-అన్-అషుఖ్ఖ-అలైక-స-తజిదునీ-ఇన్-షా-అల్లాహు-మినస్-సాలిహీన్. 28. ఖాల-జాలిక-బైనీ-వ-బైనక-అయ్యమల్-అజలైని-ఖజైతు-ఫలా-ఉద్వాన-అలయ్య-వల్లాహు-అలా-మా-నఖూలు-వకీల్.

امن خلق ٢٠ ٣٨٩ القصص ٢٨

فَخَرَجَ مِنْهَا خَآئِفًا يَّتَرَقَّبُ قَالَ رَبِّ نَجِّنِىْ مِنَ الْقَوْمِ الظّٰلِمِيْنَ ﴿٢١﴾
وَلَمَّا تَوَجَّهَ تِلْقَآءَ مَدْيَنَ قَالَ عَسٰى رَبِّىْٓ اَنْ يَّهْدِيَنِىْ سَوَآءَ
السَّبِيْلِ ﴿٢٢﴾ وَلَمَّا وَرَدَ مَآءَ مَدْيَنَ وَجَدَ عَلَيْهِ اُمَّةً مِّنَ
النَّاسِ يَسْقُوْنَ ۙ وَوَجَدَ مِنْ دُوْنِهِمُ امْرَاَتَيْنِ تَذُوْدٰنِ ۚ
قَالَ مَا خَطْبُكُمَا ۗ قَالَتَا لَا نَسْقِىْ حَتّٰى يُصْدِرَ الرِّعَآءُ ٚ وَاَبُوْنَا
شَيْخٌ كَبِيْرٌ ﴿٢٣﴾ فَسَقٰى لَهُمَا ثُمَّ تَوَلّٰٓى اِلَى الظِّلِّ فَقَالَ رَبِّ اِنِّىْ
لِمَآ اَنْزَلْتَ اِلَىَّ مِنْ خَيْرٍ فَقِيْرٌ ﴿٢٤﴾ فَجَآءَتْهُ اِحْدٰىهُمَا تَمْشِىْ عَلَى
اسْتِحْيَآءٍ ۫ قَالَتْ اِنَّ اَبِىْ يَدْعُوْكَ لِيَجْزِيَكَ اَجْرَ مَا سَقَيْتَ لَنَا ۭ
فَلَمَّا جَآءَهٗ وَقَصَّ عَلَيْهِ الْقَصَصَ ۙ قَالَ لَا تَخَفْ ۪ نَجَوْتَ مِنَ
الْقَوْمِ الظّٰلِمِيْنَ ﴿٢٥﴾ قَالَتْ اِحْدٰىهُمَا يٰٓاَبَتِ اسْتَاْجِرْهُ ۡ اِنَّ خَيْرَ
مَنِ اسْتَاْجَرْتَ الْقَوِىُّ الْاَمِيْنُ ﴿٢٦﴾ قَالَ اِنِّىْٓ اُرِيْدُ اَنْ اُنْكِحَكَ
اِحْدَى ابْنَتَىَّ هٰتَيْنِ عَلٰٓى اَنْ تَاْجُرَنِىْ ثَمٰنِىَ حِجَجٍ ۚ فَاِنْ اَتْمَمْتَ
عَشْرًا فَمِنْ عِنْدِكَ ۚ وَمَآ اُرِيْدُ اَنْ اَشُقَّ عَلَيْكَ ۭ سَتَجِدُنِىْٓ اِنْ
شَآءَ اللّٰهُ مِنَ الصّٰلِحِيْنَ ﴿٢٧﴾ قَالَ ذٰلِكَ بَيْنِىْ وَبَيْنَكَ ۭ اَيَّمَا الْاَجَلَيْنِ
قَضَيْتُ فَلَا عُدْوَانَ عَلَىَّ ۭ وَاللّٰهُ عَلٰى مَا نَقُوْلُ وَكِيْلٌ ﴿٢٨﴾

منزل ٥

21. అపుడు మూసా భయపడుచు వేచుచు అందుండి వెళ్లిపోయెను. ఓ ప్రభువా! నన్ను ఈ దుర్మార్గులైన జనుల నుండి రక్షింపుము" అని పలికెను. 22. మద్యను వైపునకు సరిగా ముఖము త్రిప్పి పోవుచు "నా ప్రభువు నన్ను సరియైన త్రోవకుఁ దీసికొని పోవును" అని నాకు ఆశ గలదు అని పలుకసాగెను. మద్యను నీటి (బావి) యొద్దకు పోయి చేరఁగా అచ్చట నొక ప్రజల గుంపు (పశువులకు) నీరు త్రాగించు చుండుటను చూచెను. వారికి నొక ప్రక్కన ఇద్దఱు స్త్రీలు తమ పశువులను ఆఁపుకొని నిలిచి యుండుట చూచి "ఏమి మీ విషయము?" అని పలికెను. (అపుడు) ఆ యిద్దఱు స్త్రీలు "ఈ గొల్లవారు మరల్చుకొని పోవునంత వఱకు మేము మా పశువులకు నీరు త్రాగింపము. మా తండ్రి చాల వృద్ధుఁడు". అని పలికిరి. 24. ఆ పిదప ఆయన వారిద్దఱి పశువులకు నీరు త్రాగించెను. పిదప అచ్చట నుండి తొలఁగి నీడ కడకు వచ్చి "ఓ నా ప్రభువా! నీవు నాకు చేయునట్టి ఏ మేలైనను దానితో నాకు చాల అక్కఱ గలదు" అని వేఁడుకొనెను. 25. ఆ పిదప ఆ యిద్దఱిలో నొకతె సిగ్గుపడుచు ఆయన యొద్దకు వచ్చి "నీవు మా కొఱకు (మా పశువులకు) నీరు త్రాగించిన దానికి ప్రతిఫల మొసంగుటకు నిన్ను నా తండ్రి పిలుచు చున్నాఁడు" అని పలికెను. ఆ పిదప మూసా ఆయన యొద్దకు పోయి చేరెను. ఆయనతో తన వృత్తాంత మంతయు చెప్పఁగా "నీవు దుష్ట జనుల నుండి రక్షణ పొందితివి" అని పలికెను. 26. ఆ యిద్దఱిలో నొకతె "ఓ తండ్రి! ఈయనను సేవ కొఱకు నియమించి కొనుము. ఎందుకన నీవు సేవకునిఁగ నియమించుకొనునట్టి వాఁడు బలిష్ఠుఁడుగను నమ్మిక గలవాఁడుగ నుండవలెను" అని పలికెను. 27. "నీవు ఎనిమిది సంవత్సరములు నా సేవ చేయవలెను అను షరతుతో ఈ నా యిద్దఱ కుమార్తెలలో నొకతెను నీ కిచ్చి పెండ్లి చేయఁగోరు చున్నాఁను. నీవు పది యేండ్లు పూర్తి చేసితివేని అది నీవు చేసిన (మేలు) అగును. నేను నీపై కష్టము వేయఁగోరను. దేవుఁడు కోరినచో నీవు నన్ను మంచివానిఁగఁ గనుఁగొందువు" అని పలికెను. 28. మూసా "ఈ మాట నీకును నాకును మధ్య అయినది. ఈ రెండు గడువులలో నెద్ది పూర్తి చేసినను నాపై అన్యాయము జరుగకూడదు. మనము పలుకు దానికి దేవుఁడే సాక్షి" అని పలికెను.

29. ఫ-లమ్మా-ఖజా-మూసల్-అజల-వ-సార-బి-అహ్-
లిహీ-ఆనస-మిన్-జాని-బిత్-తూరి-నారన్-ఖాల-లి-
అహ్లి-హిమ్-కుసూ-ఇన్నీ-ఆనస్తు-నారల్-ల-అల్లీ-
ఆతీకుమ్-మిన్-హా-బి-ఖబరిన్-ఔ-జజ్-వతిమ్-
మినన్నారి-ల-అల్లకుమ్-తస్-తలూన్. 30. ఫ-లమ్మా-
అతాహా-నూదియ-మిన్-షాతి-ఇల్-వాదిల్-ఐమని-ఫిల్-
బుఖ్-అతిల్-ముబా-రకతి-మినష్-షజరతి-అన్-యా-
మూసా-ఇన్నీ-అనల్లాహు-రబ్బుల్-ఆలమీన్. 31. వ-
అన్-అల్ఖి-అసాక-ఫ-లమ్మా-రఆహా-తహ్-తజ్జుక-
అన్నహా-జాన్నున్-వల్లా-ముద్-బిరన్-వలమ్-యు-అఖ్-
ఖిబ్. యా-మూసా-అఖ్-బిల్-వలా-తఖఫ్-ఇన్నక-
మినల్-ఆమినీన్. 32. ఉస్-లుక్-యదక-ఫీ-జైబిక-తఖ్-
రుజ్-బైజాఅ-మిన్-గైరి-సూఇన్-వజ్-ముమ్-ఇలైక-
జనా-హక-మినర్-రహ్బి-ఫ-జానిక-బుర్హానాని-మిర్-
రబ్బిక-ఇలా-ఫిర్-ఔన-వ-మల-ఇహీ-ఇన్నహుమ్-కానూ-
ఖౌమన్-ఫాసిఖీన్. 33. ఖాల-రబ్బి-ఇన్నీ-ఖతల్తు-మిన్-
హుమ్-నఫ్సన్-ఫ-అఖాఫు-అన్-యఖ్-తులూన్. 34. వ-
అఖీ-హారూను-హువ-అఫ్-సహు-మిన్నీ-లిసానన్-ఫ-అర్-
సిల్హు-మఇయ-రిద్-అన్-యుసద్దిఖునీ-ఇన్నీ-అఖాఫు-
అన్-యుకజ్-జిబూన్. 35. ఖాల-స-నషుద్దు-అజు-దక-
బి-అఖీక-వ-నజ్-అలు-లకుమా-సుల్-తానన్-ఫలా-
యసిలూన-ఇలైకుమా-బి-ఆయాతినా-అన్తుమా-వ-
మనిత్-తబఅ-కుమల్-గాలిబూన్.



فَلَمَّا قَضٰى مُوْسَى الْاَجَلَ وَسَارَ بِاَهْلِهٖۤ اٰنَسَ مِنْ جَانِبِ
الطُّوْرِ نَارًا ۚ قَالَ لِاَهْلِهِ امْكُثُوْۤا اِنِّیْۤ اٰنَسْتُ نَارًا لَّعَلِّیْۤ اٰتِیْكُمْ
مِّنْهَا بِخَبَرٍ اَوْ جَذْوَةٍ مِّنَ النَّارِ لَعَلَّكُمْ تَصْطَلُوْنَ ﴿٢٩﴾
فَلَمَّاۤ اَتٰىهَا نُوْدِیَ مِنْ شَاطِئِ الْوَادِ الْاَیْمَنِ فِی الْبُقْعَةِ
الْمُبٰرَكَةِ مِنَ الشَّجَرَةِ اَنْ یّٰمُوْسٰۤی اِنِّیْۤ اَنَا اللّٰهُ رَبُّ الْعٰلَمِیْنَ ﴿٣٠﴾
وَاَنْ اَلْقِ عَصَاكَ ؕ فَلَمَّا رَاٰهَا تَهْتَزُّ كَاَنَّهَا جَآنٌّ وَّلّٰی
مُدْبِرًا وَّلَمْ یُعَقِّبْ ؕ یٰمُوْسٰۤی اَقْبِلْ وَلَا تَخَفْ ۫ اِنَّكَ مِنَ
الْاٰمِنِیْنَ ﴿٣١﴾ اُسْلُكْ یَدَكَ فِیْ جَیْبِكَ تَخْرُجْ بَیْضَآءَ مِنْ
غَیْرِ سُوْٓءٍ ۫ وَّاضْمُمْ اِلَیْكَ جَنَاحَكَ مِنَ الرَّهْبِ فَذٰنِكَ بُرْهَانٰنِ
مِنْ رَّبِّكَ اِلٰی فِرْعَوْنَ وَمَلَا۟ئِهٖ ؕ اِنَّهُمْ كَانُوْا قَوْمًا فٰسِقِیْنَ ﴿٣٢﴾
قَالَ رَبِّ اِنِّیْ قَتَلْتُ مِنْهُمْ نَفْسًا فَاَخَافُ اَنْ یَّقْتُلُوْنِ ﴿٣٣﴾
وَاَخِیْ هٰرُوْنُ هُوَ اَفْصَحُ مِنِّیْ لِسَانًا فَاَرْسِلْهُ مَعِیَ رِدْاً
یُّصَدِّقُنِیْۤ ؗ اِنِّیْۤ اَخَافُ اَنْ یُّكَذِّبُوْنِ ﴿٣٤﴾ قَالَ سَنَشُدُّ
عَضُدَكَ بِاَخِیْكَ وَنَجْعَلُ لَكُمَا سُلْطٰنًا فَلَا یَصِلُوْنَ
اِلَیْكُمَا ۛۚ بِاٰیٰتِنَاۤ ۛۚ اَنْتُمَا وَمَنِ اتَّبَعَكُمَا الْغٰلِبُوْنَ ﴿٣٥﴾



29. మరల మూసా ఆ గడువును పూర్తి చేసి తన యింటి వారిని పిలిచికొని పోవునపుడు తూరు పర్వతము వైపున అగ్నిని చూచెను. ఆయన తన యింటి వారితో "మీరు వేచి యుండుఁడు. నేను అగ్నిని చూచినాను. బహుశ అచ్చటి నుండి వార్త తెచ్చెదను. లేదా ఒక అగ్ని కొఱవిని తెత్తును. మీరు కాఁచు కొందురు" అని పలికెను. 30. పిదప ఆయన ఆ అగ్ని వద్దకు పోఁగా ఆ మైదానము కుడి ప్రక్కన నున్న శుభకరము గల స్థలమునందుండిన ఒక వృక్షము నుండి "ఓ మూసా! నేను సర్వలోకములకు ప్రభువగు దేవుఁడను. 31. నీ చేతి కఱ్ఱను పడవేయుము" అని శబ్దము వినఁబడెను. ఆ పిదప ఆ కఱ్ఱ సన్నని పాము వలె ఆడుచుండుట చూడఁగనే మూసా వెనుకకు మరలి పరుగెత్తెను. తిరిగి కూడ చూడలేదు.-"ఓ మూసా! ముందరకు రమ్ము. నీవు భయపడకుము. నీకు భయము లేదు. 32. నీ చేతిని నీ అంగియొక్క కంఠములో దూర్చి వెలుపలికి తీయుము. ఎట్టి దోషము లేక అది ప్రకాశించును. భయము పోఁగొట్టుటకు నీ చేతిని నీ చంకలో నుంచి కొనుము. నీవు ఫిరౌను మఱియు అతని అధికారుల వద్దకు పోవుటకు నీ ప్రభువు నుండి నీకు రెండు సూచనలు ఒసంగఁబడినవి. నిశ్చయముగ వారు చాల అవిధేయులైన జనులుగ నున్నారు" అని దేవుని సెలవాయెను. 33. "ఓ నా ప్రభువా! నేను వారిలో నొకనిని చంపి యున్నాను. కావున వారు నన్ను వధింతురను భయము నాకుఁ గలదు. 34. నా సహోదరుఁడగు హారూను నా కంటె స్పష్టముగ మాటలాడును. కావున అతనిని నాకు సహకారిగ పంపుము. అతఁడు నా మాటను సత్యపఱచును. వారు నన్ను తిరస్కరింతురను భయము నాకుఁ గలదు" అని మూసావిన్నవించెను. 35. "నీ సహోదరునిచే నిన్ను బలపఱతుము. మీ యిద్దఱికి శక్తినొసంగుదుము. దానివలన వారు మీపై చెయ్యి చాఁపఁజాలరు. మా సూచనలను తీసికొని పొండు. మీ రిద్దఱును మిమ్ము అనుసరించువారును జయము నొందుదురు" అని దేవుఁడు పలికెను.

36. ఫ-లమ్మా-జా-అహుమ్-మూసా-బి-ఆయాతినా-
బయ్యినాతిన్-ఖాలూ-మా-హాజా-ఇల్లా-సిహ్‌రుమ్-ముఫ్-
తరన్-వమా-సమిత్‌నా-బి-హాజా-ఫీ-ఆబా-ఇనల్-
అవ్వలీన్. 37. వ-ఖాల-మూసా-రబ్బీ-అత్-లము-బిమన్-
జాఅ-బిల్-హుదా-మిన్-ఇన్-దిహీ-వ-మన్-తకూను-
లహూ-ఆఖి-బతుద్-దారి. ఇన్నహూ-లా-యుఫ్-లిహుజ్-
జాలి-మూన్. 38. వ-ఖాల-ఫిర్-ఔను-యా-అయ్యు-హల్-
మలఉ-మా-అలిమ్‌తు-లకుమ్-మిన్-ఇలా-హిన్-గైరీ-ఫ-
ఔ-ఖిద్-లీ-యా-హామాను-అలత్-తీని-ఫజ్-అల్-లీ-సర్-
హల్-ల-అల్లీ-అత్-తలిఉ-ఇలా-ఇలాహి-మూసా-వ-ఇన్నీ-
ల-అజున్ను-హూ-మినల్-కాజిబీన్. 39. వస్-తక్-బర-
హువ-వ-జునూ-దుహూ-ఫిల్-అర్‌జి-బి-గైరిల్-హఖ్ఖి-
వ-జన్నూ-అన్నహుమ్-ఇలైనా-లాయుర్-జఊన్. 40. ఫ-
అఖజ్నాహు-వ-జునూదహూ-ఫ-నబజ్‌నా-హుమ్-ఫిల్-
యమ్మి-ఫన్-జుర్-కైఫ-కాన-ఆఖి-బతుజ్-జాలిమీన్. 41.
వ-జ-అల్నా-హుమ్-అ-ఇమ్మతన్-యద్-ఊన-ఇలన్నారి-
వ-యౌమల్-ఖియామతి-లా-యున్-సరూన్. 42. వ-అత్-
బత్‌నా-హుమ్-ఫీ-హాజిహి-దున్యా-లత్-నతన్-వ-
యౌమల్-ఖియా-మతి-హుమ్-మినల్-మఖ్-బూ-హీన్.
43. వ-ల-ఖద్-ఆతైనా-మూసల్-కితాబ-మిమ్-బత్‌ది-
మా-అహ్-లక్-నల్-ఖురూనల్-ఊలా-బసాఇర-లిన్నాసి-
వ-హుదన్-వ-రహ్-మతల్-ల-అల్ల-హుమ్-యత-
జక్కరూన్.

امن خلق ٢٠ ٣٩١ القصص ٢٨

فَلَمَّا جَآءَهُم مُّوسٰى بِاٰيٰتِنَا بَيِّنٰتٍ قَالُوْا مَا هٰذَآ اِلَّا سِحْرٌ
مُّفْتَرًى وَّمَا سَمِعْنَا بِهٰذَا فِيْٓ اٰبَآئِنَا الْاَوَّلِيْنَ ﴿٣٦﴾ وَقَالَ
مُوْسٰى رَبِّيْٓ اَعْلَمُ بِمَنْ جَآءَ بِالْهُدٰى مِنْ عِنْدِهٖ وَمَنْ تَكُوْنُ
لَهٗ عَاقِبَةُ الدَّارِ ؕ اِنَّهٗ لَا يُفْلِحُ الظّٰلِمُوْنَ ﴿٣٧﴾ وَقَالَ فِرْعَوْنُ
يٰٓاَيُّهَا الْمَلَاُ مَا عَلِمْتُ لَكُمْ مِّنْ اِلٰهٍ غَيْرِيْ ۚ فَاَوْقِدْ لِيْ
يٰهَامٰنُ عَلَى الطِّيْنِ فَاجْعَلْ لِّيْ صَرْحًا لَّعَلِّيْٓ اَطَّلِعُ اِلٰٓى
اِلٰهِ مُوْسٰى ۙ وَاِنِّيْ لَاَظُنُّهٗ مِنَ الْكٰذِبِيْنَ ﴿٣٨﴾ وَاسْتَكْبَرَ
هُوَ وَجُنُوْدُهٗ فِي الْاَرْضِ بِغَيْرِ الْحَقِّ وَظَنُّوْٓا اَنَّهُمْ اِلَيْنَا
لَا يُرْجَعُوْنَ ﴿٣٩﴾ فَاَخَذْنٰهُ وَجُنُوْدَهٗ فَنَبَذْنٰهُمْ فِي الْيَمِّ ۚ
فَانْظُرْ كَيْفَ كَانَ عَاقِبَةُ الظّٰلِمِيْنَ ﴿٤٠﴾ وَجَعَلْنٰهُمْ اَئِمَّةً
يَّدْعُوْنَ اِلَى النَّارِ ۚ وَيَوْمَ الْقِيٰمَةِ لَا يُنْصَرُوْنَ ﴿٤١﴾
وَاَتْبَعْنٰهُمْ فِيْ هٰذِهِ الدُّنْيَا لَعْنَةً ۚ وَيَوْمَ الْقِيٰمَةِ هُمْ
مِّنَ الْمَقْبُوْحِيْنَ ﴿٤٢﴾ ع وَلَقَدْ اٰتَيْنَا مُوْسَى الْكِتٰبَ
مِنْ بَعْدِ مَآ اَهْلَكْنَا الْقُرُوْنَ الْاُوْلٰى بَصَآئِرَ
لِلنَّاسِ وَهُدًى وَّرَحْمَةً لَّعَلَّهُمْ يَتَذَكَّرُوْنَ ﴿٤٣﴾

منزل ٥

36. ఆ పిదప మూసా మా స్పష్టమైన సూచనలను తీసికొని వారి యొద్దకు పోఁగా వారు "అది కల్పితమైన జాలవిద్యా మాత్రముగ నున్నదే! ఇట్టిదే మా పూర్వికులైన తాతముత్తాతల కాలములోఁగూడ జరిగినట్లు మేము వినలేదే" అని పలుకసాగిరి. 37. "నా ప్రభువు వద్దనుండి ఎవరు సన్మార్గబోధ తెచ్చిరో మఱెవరికి అంత్యమున మంచి ఫలితముగలుగునో ఆతనికే బాగుగ తెలియును. దుష్టులు నిశ్చయముగ బాగు పడరు" అని మూసా పలికెను. 38. "ఓ సభ్యులారా! నేను దప్ప వేఱు దేవుఁడు మీకుఁ గలఁడని నాకు తెలియదు. కావున ఓ హామాను! నా కొఱకు మట్టిని కాల్చి (యిటిక రాళ్లుచేసి) నా కొఱకు నొక మేడను నిర్మింపుము. మూసా యొక్క దేవుని తొంగి చూచెదను. అతఁడు అసత్యము పలుకుచున్నాఁడు" అని తలఁచు చున్నానని ఫిరౌను పలికెను. 39. అతఁడును అతని సైనికులును భూమియందు అన్యాయముగ గర్వము వహించిరి. వారు తాము తిరిగి మా యొద్దకు రాము అని తలఁచు చుండిరి. 40. కావున ఆతనిని ఆతని సేనలను పట్టుకొని సముద్రములో పాఱ వేసితిమి. కావున చూడుము. దుష్టుల గతి యేమాయెనో! 41. నరకమునకు పిలుచు నాయకులుగ వారిని చేసితిమి. తీర్పు దినమందు వారికి సహాయము లభింపదు. 42. ఇహలోకమందు వారి వెంట శాపము తగిలించితిమి. తీర్పుదిన మందు వారు చెడిన వారిలో చేరుదురు. 43. మేము పూర్వ సంఘముల నాశము చేసిన పిదప జ్ఞానము బోధించు నట్టియు సన్మార్గమును దయయుఁగల గ్రంథమును ప్రజలబోధకై మూసాకు నొసంగితిమి.

44. వమా-కున్త-బి-జానిబిల్-గర్-బియ్యి-ఇజ్-ఖజైనా-ఇలా-మూసల్-అమ్ర-వమా-కున్త-మినష్-షాహిదీన్. 45. వలా-కిన్నా-అన్షానా-ఖురూ-నన్-ఫత-తావల-అలై-హిముల్-ఉముదు-వమా-కున్త-సావి-యన్-ఫీ-అహ్లి-మద్యన-తత్లూ-అలైహిమ్-ఆయాతినా-వలా-కిన్నా-కున్నా-ముర్-సిలీన్. 46. వమా-కున్త-బి-జానిబిత్-తూరి-ఇజ్-నాదైనా-వలాకిర్-రహ్-మతమ్-మిర్-రబ్బిక-లి-తున్-జిర-ఖౌమమ్-మా-అతాహుమ్-మిన్-నజీరిమ్-మిన్-ఖబ్-లిక-ల-అల్లహుమ్-యత-జక్కరూన్. 47. వ-లౌలా-అన్-తుసీ-బహుమ్-ముసీ-బతుమ్-బిమా-ఖద్ద-మత్-ఐదీ-హిమ్-ఫ-యఖూలూ-రబ్బనా-లౌలా-అర్-సల్త-ఇలైనా-రసూలన్-ఫనత్-తబిఅ-ఆయాతిక-వ-నకూన-మినల్-మూమినీన్. 48. ఫ-లమ్మా-జాఅ-హుముల్-హఖ్ఖు-మిన్-ఇన్దినా-ఖాలూ-లౌలా-ఊతియ-మిస్ల-మా-ఊతియ-మూసా. అవ-లమ్-యక్-ఫురూ-బిమా-ఊతియ-మూసా-మిన్-ఖబ్లు-ఖాలూ-సిహ్రాని-తజా-హరా-వ-ఖాలూ-ఇన్నా-బి-కుల్లిన్-కాఫిరూన్. 49. ఖుల్-ఫాతూ-బి-కితా-బిమ్-మిన్-ఇన్-దిల్లాహి-హువ-అహ్దా-మిన్-హుమా-అత్-తబిఅహు-ఇన్-కున్తుమ్-సాదిఖీన్. 50. ఫ-ఇల్-లమ్-యస్-తజీబూ-లక-ఫఅ్-లమ్-అన్నమా-యత్-తబి-ఊన-అహ్వా-అహుమ్. వ-మన్-అజల్లు-మిమ్-మనిత్-తబఅ-హవాహు-బిగైరి-హుదమ్-మినల్లాహి. ఇన్నల్లాహ-లా-యహ్-దిల్-ఖౌ-మజ్-జాలిమీన్.

امن خلق ٢٠ ٣٩٢ القصص ٢٨

وَمَا كُنْتَ بِجَانِبِ الْغَرْبِيِّ اِذْ قَضَيْنَآ اِلٰى مُوْسَى الْاَمْرَ وَمَا
كُنْتَ مِنَ الشّٰهِدِيْنَ ﴿٤٤﴾ وَلٰكِنَّآ اَنْشَاْنَا قُرُوْنًا فَتَطَاوَلَ عَلَيْهِمُ
الْعُمُرُ ۚ وَمَا كُنْتَ ثَاوِيًا فِيْٓ اَهْلِ مَدْيَنَ تَتْلُوْا عَلَيْهِمْ اٰيٰتِنَا ۙ
وَلٰكِنَّا كُنَّا مُرْسِلِيْنَ ﴿٤٥﴾ وَمَا كُنْتَ بِجَانِبِ الطُّوْرِ اِذْ نَادَيْنَا
وَلٰكِنْ رَّحْمَةً مِّنْ رَّبِّكَ لِتُنْذِرَ قَوْمًا مَّآ اَتٰىهُمْ مِّنْ نَّذِيْرٍ
مِّنْ قَبْلِكَ لَعَلَّهُمْ يَتَذَكَّرُوْنَ ﴿٤٦﴾ وَلَوْلَآ اَنْ تُصِيْبَهُمْ
مُّصِيْبَةٌۢ بِمَا قَدَّمَتْ اَيْدِيْهِمْ فَيَقُوْلُوْا رَبَّنَا لَوْلَآ اَرْسَلْتَ
اِلَيْنَا رَسُوْلًا فَنَتَّبِعَ اٰيٰتِكَ وَنَكُوْنَ مِنَ الْمُؤْمِنِيْنَ ﴿٤٧﴾ فَلَمَّا
جَآءَهُمُ الْحَقُّ مِنْ عِنْدِنَا قَالُوْا لَوْلَآ اُوْتِيَ مِثْلَ مَآ
اُوْتِيَ مُوْسٰى ؕ اَوَلَمْ يَكْفُرُوْا بِمَآ اُوْتِيَ مُوْسٰى مِنْ قَبْلُ ۚ
قَالُوْا سِحْرٰنِ تَظٰهَرَا ۗ وَقَالُوْٓا اِنَّا بِكُلٍّ كٰفِرُوْنَ ﴿٤٨﴾
قُلْ فَاْتُوْا بِكِتٰبٍ مِّنْ عِنْدِ اللّٰهِ هُوَ اَهْدٰى مِنْهُمَآ اَتَّبِعْهُ
اِنْ كُنْتُمْ صٰدِقِيْنَ ﴿٤٩﴾ فَاِنْ لَّمْ يَسْتَجِيْبُوْا لَكَ فَاعْلَمْ اَنَّمَا
يَتَّبِعُوْنَ اَهْوَآءَهُمْ ۚ وَمَنْ اَضَلُّ مِمَّنِ اتَّبَعَ هَوٰىهُ بِغَيْرِ
هُدًى مِّنَ اللّٰهِ ؕ اِنَّ اللّٰهَ لَا يَهْدِي الْقَوْمَ الظّٰلِمِيْنَ ﴿٥٠﴾ ع

منزل ٥

44. మేము మూసాకు ఆజ్ఞ పంపినపుడు నీవు (తూరునకు) పడమటి దిక్కునందుండలేదు. ఆ కాలములో నున్న వారిలోను నీవు చేరిన వాఁడవు కావు. 45. కాని మేము అనేక సంఘముల వారిని పుట్టించితిమి. మరల వారికి చాల కాలము గడచెను. నీవు మా వాక్యములను పఠించి వారికి వినిపించుటకు నీవు మద్యను వారిలో కూడ నివసించి యుండలేదు. కాని మేము ప్రవక్తలను పంపుచున్న వారము. 46. మేము (మూసాను) పిలిచినపుడు నీవు తూర్పు దిక్కున నుండలేదు. కాని ఎవరి వద్దకు నీకు పూర్వము భయపెట్టువారలు రాలేదో అట్టివారిని నీవు భయపెట్టుటకును వారు బోధ గ్రహించుటకును నీ ప్రభువు తన అనుగ్రహముచే నిన్ను ప్రవక్తగ నియమించెను. 47. వారు ముందుగా తమ చేతులార చేసి పంపుకొని యున్న (పాప) కర్మలకు తమపై ఆపద వచ్చి పడినచో "ఓ మా ప్రభువా! ఎందులకు ప్రవక్తను పంపలేదు. మేము నీ వాక్యముల ననుసరించి విశ్వాసులమై యుందుము గదా" అని పలుకుదురు అను మాట లేక యుండినచో వారి వద్దకు ప్రవక్తను పంపియుండము. 48. మరల వారి వద్దకు మా వద్దనుండి సత్యము రాఁగా "మూసాకు నొసంగఁబడినట్లు ఈయనకు నెందులకు నొసంగఁబడలేదు" అని వారు పలుకసాగిరి. వారు దీనికి పూర్వము మూసాకు నొసంగఁబడిన దానిని తిరస్కరింపలేదా! "రెండును జాలవిద్యలుగ నున్నవి. ఒకటికి నొకటి తోడు పడినది అని వారు పలికిరి. మేము రెంటిని కూడా నమ్మువారలము కాము" అని వారు పలికిరి. 49. మీరు సత్యవంతులే అయినచో ఈ రెంటికంటె నెక్కువ సన్మార్గము చూపునట్టి ఒక గ్రంథము దేవుని వద్దనుండి దీసికొని రండు. నేను దాని ననుసరింతును అని ఓ ప్రవక్త! పలుకుము. 50. మరల వారు నీవు చెప్పినది చేయలేక పోయినచో వారు తమ యాత్మ కోరికలను మాత్రము అనుసరించు చున్నారని నీవు తెలిసికొనుము. దేవుని వద్దనుండి వచ్చిన సన్మార్గ బోధ కాక తన యాత్మ కోరికల ననుసరించు వానికంటె నెక్కువ దుర్మార్గుఁడు మఱెవఁడు గలఁడు. నిశ్చయముగ దేవుడు ఇట్టి దుర్మార్గులగు జనులను సన్మార్గము చూపడు.

51. వల-ఖద్-వస్-సేల్నా-లహుముల్-ఖౌల-ల-తల్ల-
హుమ్-యత-జక్కరూన్. 52. అల్లజీన-ఆతైనా-హుముల్-
కితాబ-మిన్-ఖబ్-లిహీ-హుమ్-బిహీ-యూమినూన్. 53.
వఇజా-యుత్-లా-తలైహిమ్-ఖాలూ-ఆమన్నా-బిహీ-
ఇన్నహుల్-హఖ్ఖు-మిర్-రబ్బినా-ఇన్నా-కున్నా-మిన్-
ఖబ్-లిహీ-ముస్-లిమీన్. 54. ఉలా-ఇక-యూతౌన-అజ్-
రహుమ్-మర్రతైని-బిమా-సేబరూ-వ-యద్-రఊన-బిల్-
హసన-తిస్-సయ్యి-అత-వ-మిమ్మా-రజఖ్-నాహుమ్-
యున్-ఫిఖూన్. 55. వ-ఇజా-సమి-ఉల్-లగ్వ-అత్‌రజూ
-తన్‌హు-వ-ఖాలూ-లనా-అత్-మా-లునా-వ-లకుమ్-
అత్-మాలుకుమ్-సలామున్-తలైకుమ్-లా-నబ్-తగిల్-
జాహిలీన్. 56. ఇన్నక-లా-తహ్‌దీ-మన్-అహ్-బబ్త-వలా-
కిన్నల్లాహ-యహ్-దీ-మన్-యషాఉ-వ-హువ-అత్-లము-
బిల్-ముహ్-తదీన్. 57. వ-ఖాలూ-ఇన్-నత్-తబి-ఇల్-
హుదా-మఅక-నుత-ఖత్-తఫ్-మిన్-అర్‌జినా.అవ-లమ్-
నుమ-క్కిల్-లహుమ్-హేర-మన్-ఆమినన్-యుజ్‌బా-
ఇలైహి-సమ-రాతు-కుల్లి-షై-ఇర్-రిజ్-ఖమ్-మిల్-
లదున్నా-వలా-కిన్న-అక్-సరహుమ్-లాయత్-లమూన్.
58. వ-కమ్-అహ్-లక్నా-మిన్-ఖర్-యతిమ్-బతేరత్-
మఈ-షతహా-ఫ-తిల్కా-మసా-కినుహుమ్-లమ్-తుస్‌కమ్-
మిమ్-బత్-దిహిమ్-ఇల్లా-ఖలీలన్-వ-కున్నా-నహ్-నుల్-
వారిసీన్. 59. వమా-కాన-రబ్బుక-ముహ్-లికల్-ఖురా-
హత్తా-యబ్-తేస-ఫీ-ఉమ్మిహా-రసూలన్-యత్‌లూ-
తలైహిమ్-ఆయాతినా-వమా-కున్నా-ముహ్-లికిల్-ఖురా-
ఇల్లా-వ-అహ్-లుహా-జాలిమూన్.



وَلَقَدْ وَصَّلْنَا لَهُمُ الْقَوْلَ لَعَلَّهُمْ يَتَذَكَّرُونَ ﴿٥١﴾ الَّذِينَ
آتَيْنَاهُمُ الْكِتَابَ مِن قَبْلِهِ هُم بِهِ يُؤْمِنُونَ ﴿٥٢﴾ وَإِذَا يُتْلَىٰ عَلَيْهِمْ
قَالُوا آمَنَّا بِهِ إِنَّهُ الْحَقُّ مِن رَّبِّنَا إِنَّا كُنَّا مِن قَبْلِهِ مُسْلِمِينَ ﴿٥٣﴾
أُولَٰئِكَ يُؤْتَوْنَ أَجْرَهُم مَّرَّتَيْنِ بِمَا صَبَرُوا وَيَدْرَءُونَ
بِالْحَسَنَةِ السَّيِّئَةَ وَمِمَّا رَزَقْنَاهُمْ يُنفِقُونَ ﴿٥٤﴾ وَإِذَا سَمِعُوا
اللَّغْوَ أَعْرَضُوا عَنْهُ وَقَالُوا لَنَا أَعْمَالُنَا وَلَكُمْ أَعْمَالُكُمْ
سَلَامٌ عَلَيْكُمْ لَا نَبْتَغِي الْجَاهِلِينَ ﴿٥٥﴾ إِنَّكَ لَا تَهْدِي مَنْ
أَحْبَبْتَ وَلَٰكِنَّ اللَّهَ يَهْدِي مَن يَشَاءُ ۚ وَهُوَ أَعْلَمُ
بِالْمُهْتَدِينَ ﴿٥٦﴾ وَقَالُوا إِن نَّتَّبِعِ الْهُدَىٰ مَعَكَ نُتَخَطَّفْ
مِنْ أَرْضِنَا ۚ أَوَلَمْ نُمَكِّن لَّهُمْ حَرَمًا آمِنًا يُجْبَىٰ إِلَيْهِ ثَمَرَاتُ
كُلِّ شَيْءٍ رِّزْقًا مِّن لَّدُنَّا وَلَٰكِنَّ أَكْثَرَهُمْ لَا يَعْلَمُونَ ﴿٥٧﴾
وَكَمْ أَهْلَكْنَا مِن قَرْيَةٍ بَطِرَتْ مَعِيشَتَهَا ۖ فَتِلْكَ مَسَاكِنُهُمْ
لَمْ تُسْكَن مِّن بَعْدِهِمْ إِلَّا قَلِيلًا ۖ وَكُنَّا نَحْنُ الْوَارِثِينَ ﴿٥٨﴾ وَ
مَا كَانَ رَبُّكَ مُهْلِكَ الْقُرَىٰ حَتَّىٰ يَبْعَثَ فِي أُمِّهَا رَسُولًا يَتْلُو
عَلَيْهِمْ آيَاتِنَا ۚ وَمَا كُنَّا مُهْلِكِي الْقُرَىٰ إِلَّا وَأَهْلُهَا ظَالِمُونَ ﴿٥٩﴾

منزل ٥

51. వారు బోధను గ్రహించుటకు (ఖురాను) వాక్యమును ఒక దాని తరువాత నొకటిగా పంపితిమి. 52. మేము ఖురానునకు ముందెవరికి గ్రంథము నొసంగి యుంటిమో వారు ఖురానును విశ్వసించు చున్నారు 53. దానిని పఠించి వారికి వినిపించినచో "మేము దీనిని విశ్వసించితిమి. నిశ్చయముగ ఇది మా ప్రభువు వద్ద నుండి వచ్చిన సత్యము. ఇది రాక మునుపే దానిని నమ్ముచు వచ్చి నారము" అని వారు పలుకుదురు. 54. వారుస్థిరముగ నిలిచి యున్నందుకు వారికి రెండింతలు పుణ్య మొసంగఁబడును. వారు కీడునకు బదులుగా మేలు చేయుదురు. మేము వారికి నొసంగి యున్న దాని నుండి ఖర్చు చేయుదురు. 55. వారు వృథా విషయము వినునపుడు దాని నుండి తొలఁగి పోవుదురు. "మా కర్మలు మాకు. మీ కర్మలు మీకు. మీకు సలామ్. మాకు మూఢులతో పనిలేదు" అని పలుకుదురు. 56. నీవు కోరిన వారిని సన్మార్గమునకు తేఁజాలవు. కాని దేవుఁడు కోరినచో వారిని సన్మార్గమునకు తీసికొని వచ్చును. ఎవరు సన్మార్గమునకు వత్తురో దేవునికి బాగుగ తెలియును. 57. "మేము నీతో పాటు సన్మార్గము అనుసరించితిమేని మా దేశమునుండి తఱుమఁ గొట్టఁబడుదుము" అని వారు (మక్కాలోని అవిశ్వాసులు) పలుకుదురు. ఏమి? మేము గౌరవమును శాంతియుఁ గల చోట వారికి స్థిరస్థానము నొసంగలేదా! అచ్చటికి సర్వవిధములైన ఫలములు తినుటకు మా వద్ద నుండి వచ్చుచున్నవిగదా! కాని వారిలో పెక్కురు దానిని తెలిసికొనరు. 58. ఎన్నియో పురములవారు తమ జీవన సౌఖ్యసంపదలచే మదించి యుండఁగ వారిని మేము నాశము చేసి యున్నారము. ఇవి వారి నివాసములు. వారి పిదప కొంతకాలము తప్ప అందు నెవరును నివసించి యుండలేదు. మేమే అన్నిటికి వారసులముగ నుండువారలము. 59. నీ ప్రభువు. పురముల ముఖ్యపట్టణములో మా వాక్యములనుసరించి అందలి నివాసులకు వినిపించునట్టి ప్రవక్తను పంపనంత వఱకు ఆ పురములను నాశముచేయువాఁడు కాఁడు. పురములలోని జనులు దుర్మార్గులు కానంతవఱకు మేము ఆ పురములను నాశము చేయువారము కాము.

60. వమా-ఊతీతుమ్-మిన్-షైఇన్-ఫ-మతా-ఉల్-హయాతిద్-దున్యా-వ-జీనతుహా-వ-మా-ఇన్దల్లాహి-ఖైరున్-వ-అబ్ఖా-అఫ-లా-తఖ్-ఖిలూన్. 61. అఫ-మన్-వఅద్నాహు-వఅ్-దన్-హసనన్-ఫ-హువ-లా-ఖీహి-కమమ్-మత్తఅ్-నాహు-మతా-అల్-హయాతిద్-దున్యా-సుమ్మ-హువ-యౌమల్-ఖియామతి. మినల్-ముహ్-జరీన్. 62. వ-యౌమ-యునాదీ-హిమ్-ఫ-యఖూలు-ఐన-షుర-కాఇ-యల్-లజీన-కున్తుమ్-తజ్-ఉమూన్. 63. ఖాలల్-లజీన-హఖ్ఖ-అలైహిముల్-ఖౌలు-రబ్బనా-హా-ఉలా-ఇల్-లజీన-అగ్వైనా-అగ్వైనా-హుమ్-కమా-గవైనా-తబర్రానా-ఇలైక-మా-కానూ-ఇయ్యానా-యఅ్-బుదూన్. 64. వ-ఖీ-లద్ఊ-షురకా-అకుమ్-ఫ-దఔ-హుమ్-ఫలమ్-యస్-తజీబూ-లహుమ్-వర-అవుల్-అజాబ-లౌ-అన్నహుమ్-కానూ-యహ్తదూన్. 65. వ-యౌమ-యునాదీహిమ్-ఫయఖూలు-మాజా-అజబ్-తుముల్-ముర్-సలీన్. 66. ఫ-అమి-యత్-అలైహిముల్-అమ్బాఉ-యౌ-మఇజిన్-ఫ-హుమ్-లా-యత-సా-అలూన్. 67. ఫ-అమ్మా-మన్-తాబ-వ-ఆమన-వ-అమిల-సాలిహన్-ఫ-అసా-అన్-య-కూన-మినల్-ముఫ్-లిహీన్. 68. వ-రబ్బుక-యఖ్-లుఖు-మా-యషాఉ-వ-యఖ్-తారు-మా-కాన-లహుముల్-ఖియ-రతు-సుబ్-హానల్లాహి-వ-తఆలా-అమ్మా-యుష్-రికూన్. 69. వ-రబ్బుక-యఅ్లము-మా-తుకిన్ను-సుదూరు-హుమ్-వమా-యుఅ్-లినూన్. 70. వహు-వల్లాహు-లాఇలాహ-ఇల్లా-హువ. లహుల్-హమ్దు-ఫిల్-ఊలా-వల్-ఆఖిరతి-వ-ల-హుల్-హుక్ము-వ-ఇలైహి-తుర్-జఊన్.

امن خلق ٢٠ ٣٩٤ القصص ٢٨

وَمَآ أُوتِيتُم مِّن شَيْءٍ فَمَتَاعُ الْحَيَوٰةِ الدُّنْيَا وَزِينَتُهَا ۚ وَمَا
عِندَ اللَّهِ خَيْرٌ وَأَبْقَىٰ ۚ أَفَلَا تَعْقِلُونَ ﴿٦٠﴾ أَفَمَن وَعَدْنَٰهُ وَعْدًا
حَسَنًا فَهُوَ لَٰقِيهِ كَمَن مَّتَّعْنَٰهُ مَتَٰعَ الْحَيَوٰةِ الدُّنْيَا ثُمَّ هُوَ
يَوْمَ الْقِيَٰمَةِ مِنَ الْمُحْضَرِينَ ﴿٦١﴾ وَيَوْمَ يُنَادِيهِمْ فَيَقُولُ أَيْنَ
شُرَكَآءِيَ الَّذِينَ كُنتُمْ تَزْعُمُونَ ﴿٦٢﴾ قَالَ الَّذِينَ حَقَّ عَلَيْهِمُ
الْقَوْلُ رَبَّنَا هَٰٓؤُلَآءِ الَّذِينَ أَغْوَيْنَآ أَغْوَيْنَٰهُمْ كَمَا غَوَيْنَا ۖ تَبَرَّأْنَآ
إِلَيْكَ ۖ مَا كَانُوٓا إِيَّانَا يَعْبُدُونَ ﴿٦٣﴾ وَقِيلَ ادْعُوا شُرَكَآءَكُمْ
فَدَعَوْهُمْ فَلَمْ يَسْتَجِيبُوا لَهُمْ وَرَأَوُا الْعَذَابَ ۚ لَوْ أَنَّهُمْ
كَانُوا يَهْتَدُونَ ﴿٦٤﴾ وَيَوْمَ يُنَادِيهِمْ فَيَقُولُ مَاذَآ أَجَبْتُمُ
الْمُرْسَلِينَ ﴿٦٥﴾ فَعَمِيَتْ عَلَيْهِمُ الْأَنۢبَآءُ يَوْمَئِذٍ فَهُمْ لَا
يَتَسَآءَلُونَ ﴿٦٦﴾ فَأَمَّا مَن تَابَ وَءَامَنَ وَعَمِلَ صَٰلِحًا فَعَسَىٰٓ أَن
يَكُونَ مِنَ الْمُفْلِحِينَ ﴿٦٧﴾ وَرَبُّكَ يَخْلُقُ مَا يَشَآءُ وَيَخْتَارُ ۗ مَا
كَانَ لَهُمُ الْخِيَرَةُ ۚ سُبْحَٰنَ اللَّهِ وَتَعَٰلَىٰ عَمَّا يُشْرِكُونَ ﴿٦٨﴾ وَرَبُّكَ يَعْلَمُ
مَا تُكِنُّ صُدُورُهُمْ وَمَا يُعْلِنُونَ ﴿٦٩﴾ وَهُوَ اللَّهُ لَآ إِلَٰهَ إِلَّا هُوَ ۖ لَهُ
الْحَمْدُ فِي الْأُولَىٰ وَالْأٓخِرَةِ ۖ وَلَهُ الْحُكْمُ وَإِلَيْهِ تُرْجَعُونَ ﴿٧٠﴾

منزل ٥

60. మీకు నొసంగఁబడియున్నది (కొన్నాళ్ల) ఇహలోక జీవితమును, దాని సొగసు మాత్రమే. దేవునివద్ద నుండునది చాల మేలైనది. నిత్యముగ నుండునది. ఏమి? మీరు గ్రహింపరా! 61. మేము చేసిన మంచి వాగ్ధానము పొందనున్న యాతఁడును, మేమొసంగిన ఇహలోక జీవిత సంపదలు పొందినవాఁడై తీర్పుదినమందు పట్టి తేఁబడిన వారిలో చేరు నాతఁడును, సమానులగుదురా! 62. తీర్పు దినమందు దేవుఁడు అవిశ్వాసులను పిలిచి "మీ రెవరిని నాకుసాటిగ తలంచుచుంటిరో వారెక్కడ" అని పలుకును. 63. ఎవరినిఁగూర్చి దేవుని మాట స్థిరమాయెనో వారు "ఓ మా ప్రభువా! మేము ఎవరిని మార్గము నుండి తప్పించి యుంటిమో వారు వీరే. మేము దారి తప్పినట్లు వీరిని కూడ దారి తప్పించితిమి. నీ యెదుట వీరినిఁగూర్చి మేము అసహ్యపడుచున్నారము. వీరు మమ్ము ఆరాధించు చుండలేదు" అని పలుకుదురు. 64. మీరు మీ దేవతలను పిలుచుకొనుఁడు అని వారితోఁ జెప్పఁబడును. పిదప వారు వారిని పిలుతురు. కాని వారు వారికి బదులు పలుకరు. మఱియు వారుశిక్షను పొందెదరు. వారు సన్మార్గమునందు ఉండినచో (శిక్షను పొంది యుండరు). 65. ఆ దినమున దేవుఁడు వారిని పిలిచి "మీరు ప్రవక్తలకు ఏమి బదులు చెప్పితిరి" అని అడుగును. 66. అపుడు వారు అన్ని విషయములు ఘఱచిపోవుదురు. మఱియు వారు ఒకరి నొకరు అడుగు కొనలేరు. 67. ఎవరు క్షమాపణ వేఁడి విశ్వసించి సత్కార్యములు చేసిరో వారు ముక్తి పొందు వారిలో చేరుదురని ఆశ గలదు. 68. నీ ప్రభువు తాను కోరునది సృష్టించును. తాను ఇష్టపడు దాని నెన్నుకొనును. ఎన్నుకొను హక్కు వారికి లేదు. దేవుఁడు పరమ పవిత్రుఁడు. వారు సాటి కల్పించు దానితో సంబంధము లేని పరమ పవిత్రుఁడు. 69. వారి హృదయములలో దాఁగియున్నదియు వారు వెల్లడించునదియు నీ ప్రభువునకు బాగుగ తెలియును. 70. అతఁడే దేవుఁడు. అతఁడు తప్ప వేఱు ఆరాధింపఁదగినవాఁడు లేఁడు. అతఁడే ఇహమందును పరమందును స్తోత్రములకు తగినవాఁడు. అతనికే అధికారము చెల్లును. అతని వద్దకే మీరు రప్పింపఁబడుదురు.

71. ఖుల్-అర-ఐతుమ్-ఇన్-జఅ-లల్లాహు-అలై-
కుముల్-లైల-సర్-మదన్-ఇలా-యౌమిల్-ఖియామతి-
మన్-ఇలాహున్-గైరుల్లాహి-యాతీకుమ్-బి-జియా-ఇన్.
అఫలా-తస్-మఊన్. 72. ఖుల్-అర-ఐతుమ్-ఇన్-జఅ-
లల్లాహు-అలై కుమున్-నహార-సర్-మదన్-ఇలా-
యౌమిల్-ఖియా-మతి-మన్-ఇలాహున్-గైరుల్లాహి-
యాతీకుమ్-బి-లై-లిన్-తస్-కునూన-ఫీహి. అఫ-లా-
తుబ్-సిరూన్. 73. వ-మిర్-రహ్-మతిహీ-జఅల-లకు-
ముల్-లైల-వన్-నహార-లి-తస్-కునూ-ఫీహి-వ-లి-తబ్-
తగూ-మిన్-ఫజ్-లిహీ-వల-అల్లకుమ్-తష్-కురూన్. 74.
వ-యౌమ-యునా-దీహిమ్-ఫ-యఖూలు-ఐన-షుర-కాఇ-
యల్-లజీన-కున్తుమ్-తజ్-ఉమూన్. 75. వ-నజఅ్నా-
మిన్-కుల్లి-ఉమ్మతిన్-షహీదన్-ఫ-ఖుల్నా-హాతూ-బుర్-
హానకుమ్-ఫ-అలిమూ-అన్నల్-హఖ్ఖ-లిల్లాహి-వ-జల్ల-
అన్-హుమ్-మాకానూ-యఫ్-తరూన్. 76. ఇన్న-ఖారూన-
కాన-మిన్-ఖౌమి-మూసా-ఫ-బగా-అలైహిమ్-వ-
ఆతైనాహు-మినల్-కునూజి-మా-ఇన్న-మఫా-తిహహూ-
లతనూఉ-బిల్-ఉస్-బతి-ఉలిల్-ఖువ్వతి-ఇజ్-ఖాల-
లహూ-ఖౌముహూ-లా-తఫ్-రహ్-ఇన్నల్లాహ-లా-
యుహిబ్-బుల్-ఫరిహీన్. 77. వబ్-తగి-ఫీమా-ఆతా-
కల్లా-హుద్-దారల్-ఆఖిరత-వలా-తన్-స-నసీ-బక-
మినద్-దున్యావ-అహ్-సిన్-కమా-అహ్-సనల్లాహు-ఇలైక-
వలా-తబ్-గిల్-ఫసాద-ఫిల్-అర్జి. ఇన్నల్లాహ-లా-
యుహిబ్బుల్-ముఫ్-సిదీన్.



قُلْ اَرَءَيْتُمْ اِنْ جَعَلَ اللّٰهُ عَلَيْكُمُ الَّيْلَ سَرْمَدًا اِلٰى يَوْمِ
الْقِيٰمَةِ مَنْ اِلٰهٌ غَيْرُ اللّٰهِ يَاْتِيْكُمْ بِضِيَآءٍ ؕ اَفَلَا تَسْمَعُوْنَ ﴿۷۱﴾
قُلْ اَرَءَيْتُمْ اِنْ جَعَلَ اللّٰهُ عَلَيْكُمُ النَّهَارَ سَرْمَدًا اِلٰى يَوْمِ
الْقِيٰمَةِ مَنْ اِلٰهٌ غَيْرُ اللّٰهِ يَاْتِيْكُمْ بِلَيْلٍ تَسْكُنُوْنَ فِيْهِ ؕ اَفَلَا
تُبْصِرُوْنَ ﴿۷۲﴾ وَمِنْ رَّحْمَتِهٖ جَعَلَ لَكُمُ الَّيْلَ وَالنَّهَارَ لِتَسْكُنُوْا
فِيْهِ وَلِتَبْتَغُوْا مِنْ فَضْلِهٖ وَلَعَلَّكُمْ تَشْكُرُوْنَ ﴿۷۳﴾ وَيَوْمَ
يُنَادِيْهِمْ فَيَقُوْلُ اَيْنَ شُرَكَآءِيَ الَّذِيْنَ كُنْتُمْ تَزْعُمُوْنَ ﴿۷۴﴾
وَنَزَعْنَا مِنْ كُلِّ اُمَّةٍ شَهِيْدًا فَقُلْنَا هَاتُوْا بُرْهَانَكُمْ
فَعَلِمُوْۤا اَنَّ الْحَقَّ لِلّٰهِ وَضَلَّ عَنْهُمْ مَّا كَانُوْا يَفْتَرُوْنَ ﴿۷۵﴾ ع ۱۵ ۷ ۱۰
اِنَّ قَارُوْنَ كَانَ مِنْ قَوْمِ مُوْسٰى فَبَغٰى عَلَيْهِمْ ۪ وَاٰتَيْنٰهُ
مِنَ الْكُنُوْزِ مَاۤ اِنَّ مَفَاتِحَهٗ لَتَنُوْٓاُ بِالْعُصْبَةِ اُولِى الْقُوَّةِ ۗ
اِذْ قَالَ لَهٗ قَوْمُهٗ لَا تَفْرَحْ اِنَّ اللّٰهَ لَا يُحِبُّ الْفَرِحِيْنَ ﴿۷۶﴾
وَابْتَغِ فِيْمَاۤ اٰتٰىكَ اللّٰهُ الدَّارَ الْاٰخِرَةَ وَلَا تَنْسَ نَصِيْبَكَ
مِنَ الدُّنْيَا وَاَحْسِنْ كَمَاۤ اَحْسَنَ اللّٰهُ اِلَيْكَ وَلَا تَبْغِ
الْفَسَادَ فِى الْاَرْضِ ؕ اِنَّ اللّٰهَ لَا يُحِبُّ الْمُفْسِدِيْنَ ﴿۷۷﴾



71. చూడుడు. దేవుఁడు మీకు ప్రళయదినము వఱకు రాత్రిని శాశ్వతముగ నుంచినచో ఆ దేవుఁడు తప్ప ఇతర ఏ దైవము వెలురుతును తేఁగలఁడు? ఎందులకు మీరు వినరు! అని ఓ ప్రవక్త పలుకుము. 72. "చూడుఁడు. దేవుఁడు పగలే మీకు ప్రళయము వఱకు శాశ్వతముగ నుంచినచో దేవుఁడు తప్ప ఇతర ఏ దైవము, మీరు విశ్రాంతి గైకొనుటకు రాత్రి తేఁగలఁడు! ఎందులకు మీరు చూడరు" అని ఓ ప్రవక్త! పలుకుము. 73. దేవుఁడు తన అనుగ్రహముచే మీరు విశ్రాంతి పుచ్చుకొనుటకును, ఆతని అనుగ్రహము వెదకుటకును, మీరు కృతజ్ఞత చూపుటకును రేయింబవళ్లను చేసెను. 74. తీర్పు దినమున దేవుఁడు అవిశ్వాసులను పిలిచి "మీరెవరిని నాకు సాటిగ తలంచుచుంటిరో వారెక్కడ?' ' అని పలుకును. 75. ప్రతి జాతినుండి ఒక్కొక్క సాక్షిని తీసికొని వత్తుము. మరల "మీ ప్రమాణము తీసికొని రండు' ' అని వారితో పలుకుదుము. అపుడు దేవుని మాటయే నిజము అని వారు తెలిసికొందురు. వారు కల్పించుకొనుచున్నవి వారికి మఱుఁగుపడి పోవును. 76. ఖారూను, మూసా జాతికి చేరినవాఁడు. వాఁడు వారికి విరోధముగ గర్వపడసాగెను. బలిష్ఠులైన అనేక మనుష్యులు ఎత్తలేనన్ని తాళపు చెవులుగల ఖజానాలు వానికి మే మొసంగి యుంటిమి. అపుడు ఆతనితో వాని సంఘము వారు "నీవు నిక్కిపడకుము. నిశ్చయముగ దేవుఁడు నిక్కిపడు వారిని ప్రేమింపఁడు. 77. దేవుఁడు నీకు నొసంగియున్న దానితో పరలోకమునకుఁ గూడ కృషి సలుపుము. ఇహలోక భాగమును మఱచిపోవకుము. ఎట్లు నీకు దేవుఁడు మేలు చేసియున్నాఁడో అట్లు నీవును (ప్రజలకు) మేలు చేయుము. దేశములో వినాశము కల్పింప పూనకుము. నిశ్చయముగ దేవుఁడు వినాశకారులను ప్రేమింపఁడు" అని పలికిరి.

78. ఖాల-ఇన్నమా-ఊతీ-తుహూ-అలా-ఇల్-మిన్-ఇన్దీ. అవ-లమ్-యత్-లమ్-అన్నల్లాహ-ఖద్-అహ్-లక-మిన్-ఖబ్-లిహీ-మినల్-ఖురూని-మన్-హువ-అషద్దు-మిన్హు-ఖువ్వతన్-వ-అక్-సరు-జమ్అ.వలా-యుస్-అలు-అన్-జునూ-బి-హిముల్-ముజ్-రిమూన్. 79. ఫ-ఖరజ-అలా-ఖౌమిహీ-ఫీ-జీనతిహీ. ఖాలల్-లజీన-యురీదూనల్-హయా-తద్-దున్యా-యాలైత-లనా-మిస్ల-మా-ఊతియ-ఖారూను-ఇన్నహూ-లజూ-హజ్-జిన్-అజీమ్. 80. వ-ఖాలల్-లజీన-ఊతుల్-ఇల్మ-వై-లకుమ్-సవా-బుల్లాహి-ఖైరుల్-లి-మన్-ఆమన-వ-అమిల-సాలి-హన్-వలా-యులఖ్-ఖాహా-ఇల్-లస్-సాబిరూన్. 81. ఫ-ఖసఫ్నా-బిహీ-వ-బి-దారి-హిల్-అర్జ-ఫమా-కాన-లహూ-మిన్-ఫి-అతిన్-యన్-సురూనహూ-మిన్-దూనిల్లాహి-వమా-కాన-మినల్-మున్-తసిరీన్. 82. వ-అస్-బహల్-లజీన-తమన్నౌ-మకానహూ-బిల్-అమ్సి-యఖూలూన.వై-క-అన్నల్లాహ-యబ్-సుతుర్-రిజ్ఖ-లి-మన్-యషాఉ-మిన్-ఇబాదిహీ-వ-యఖ్-దిరు-లౌలా-అమ్-మన్నల్లాహు-అలైనా-ల-ఖసఫ-బినా. వై-వ-అన్నహూ-లా-యుఫ్-లిహుల్-కాఫిరూన్. 83. తిల్-కద్-దారుల్-ఆఖిరతు-నజ్-అలుహా-లిల్ల-జీన-లా-యురీదూన-ఉలువ్వన్-ఫిల్-అర్జి.-వలా-ఫసాదన్-వల్-ఆఖిబతు-లిల్-ముత్తఖీన్. 84. మన్-జాఅ-బిల్-హస-నతి-ఫ-లహూ-ఖైరుమ్-మిన్హా-వ-మన్-జాఅ-బిస్-సయ్యి-అతి-ఫ-లా-యుజ్-జల్-లజీన-అమిలుస్-సయ్యి-ఆతి-ఇల్లా-మా-కానూ-యత్-మలూన్.



قَالَ اِنَّمَاۤ اُوْتِيْتُهٗ عَلٰى عِلْمٍ عِنْدِيْ ؕ اَوَلَمْ يَعْلَمْ اَنَّ اللّٰهَ قَدْ
اَهْلَكَ مِنْ قَبْلِهٖ مِنَ الْقُرُوْنِ مَنْ هُوَ اَشَدُّ مِنْهُ قُوَّةً وَّاَكْثَرُ
جَمْعًا ؕ وَلَا يُسْـَٔلُ عَنْ ذُنُوْبِهِمُ الْمُجْرِمُوْنَ ﴿۷۸﴾ فَخَرَجَ عَلٰى قَوْمِهٖ
فِيْ زِيْنَتِهٖ ؕ قَالَ الَّذِيْنَ يُرِيْدُوْنَ الْحَيٰوةَ الدُّنْيَا يٰلَيْتَ لَنَا
مِثْلَ مَاۤ اُوْتِيَ قَارُوْنُ ۙ اِنَّهٗ لَذُوْ حَظٍّ عَظِيْمٍ ﴿۷۹﴾ وَقَالَ الَّذِيْنَ
اُوْتُوا الْعِلْمَ وَيْلَكُمْ ثَوَابُ اللّٰهِ خَيْرٌ لِّمَنْ اٰمَنَ وَعَمِلَ صَالِحًا ۚ
وَلَا يُلَقّٰىهَاۤ اِلَّا الصّٰبِرُوْنَ ﴿۸۰﴾ فَخَسَفْنَا بِهٖ وَبِدَارِهِ الْاَرْضَ ۫ فَمَا
كَانَ لَهٗ مِنْ فِئَةٍ يَّنْصُرُوْنَهٗ مِنْ دُوْنِ اللّٰهِ ۗ وَمَا كَانَ مِنَ
الْمُنْتَصِرِيْنَ ﴿۸۱﴾ وَاَصْبَحَ الَّذِيْنَ تَمَنَّوْا مَكَانَهٗ بِالْاَمْسِ يَقُوْلُوْنَ
وَيْكَاَنَّ اللّٰهَ يَبْسُطُ الرِّزْقَ لِمَنْ يَّشَآءُ مِنْ عِبَادِهٖ وَيَقْدِرُ ۚ
لَوْلَاۤ اَنْ مَّنَّ اللّٰهُ عَلَيْنَا لَخَسَفَ بِنَا ؕ وَيْكَاَنَّهٗ لَا يُفْلِحُ
الْكٰفِرُوْنَ ﴿۸۲﴾ تِلْكَ الدَّارُ الْاٰخِرَةُ نَجْعَلُهَا لِلَّذِيْنَ لَا
يُرِيْدُوْنَ عُلُوًّا فِى الْاَرْضِ وَلَا فَسَادًا ؕ وَالْعَاقِبَةُ لِلْمُتَّقِيْنَ ﴿۸۳﴾
مَنْ جَآءَ بِالْحَسَنَةِ فَلَهٗ خَيْرٌ مِّنْهَا ۚ وَمَنْ جَآءَ بِالسَّيِّئَةِ فَلَا
يُجْزَى الَّذِيْنَ عَمِلُوا السَّيِّاٰتِ اِلَّا مَا كَانُوْا يَعْمَلُوْنَ ﴿۸۴﴾



78. "ఈ ధనము నాకున్న జ్ఞానము వలన నాకు లభించినది" అని ఖారూను పలుకసాగెను. ఏమి? ఈతనికి పూర్వము ఈతని కంటె నెక్కువ బలము గలిగి చాల ధనము సేకరించినట్టి అనేక జన సమూహములను దేవుఁడు నాశము చేసినది ఈతనికి తెలియదా! పాపాత్ముల పాపములఁగూర్చి వారిని ప్రశ్నింపవలసిన అవసరముండదు. 79. మరల వాఁడు తన వైభవముతో తన సంఘము వారి యెదుటకు వచ్చెను. ఇహలోక జీవనము కోరునట్టి వారలు "ఖారూనునకు లభించియున్నట్టిది మాకుఁ గూడ లభించియున్న ఎంత బాగుండెడిది. నిశ్చయముగ వాఁడు గొప్ప అదృష్టవంతుఁడు" అని పలుకసాగిరి. 80. ఎవరికి (మత) జ్ఞానము లభించి యుండెనో వారు "మీ పాడుగాను! దేవుఁడు ఒసంగు పుణ్యము, విశ్వసించి సత్కార్యములు చేసిన వారికి చాల శ్రేష్ఠమైనది" అని పలికిరి. ఈ మాట ఓర్పుగల వారికే లభించును. 81. ఆ పిదప మేము వానిని వాని గృహమును భూమిలో అణఁగఁ ద్రొక్కి వేసితిమి. వానిని దేవుని (శిక్ష) నుండి తప్పించునట్టి వారెవరును లేకపోయిరి. వాఁడు తన్ను తాను కాపాడుకొనలేకపోయెను. 82. నిన్నటి దిన మెవరు అతని వలె కావలెనని కోరుచుండిరో వారు "చాలునయ్యా! దేవుఁడు తన దాసులలో తాను కోరిన వారికి చాల సంపద నొసంగుచున్నాఁడు, (తాను కోరువారికి) తక్కువ చేయుచున్నాఁడు అని తెలియుచున్నది. దేవుని అనుగ్రహమే మాపై లేకుండినచో మమ్ము కూడ భూమిలో అణఁగఁ ద్రొక్కి వేసి యుండును. చాలునయ్యా! అవిశ్వాసులు ముక్తి పొందరు అని తెలియనాయెను" అని పలుకసాగిరి. 83. ఈ పరలోకమును, ఎవరు భూమిలో గర్వము వహింపక ఉపద్రవములు చేయకుందురో వారి కొఱకు నియమింతుము. భయభక్తులు గలవారలకే మంచి ఫలితమున్నది.84. ఎవరు (తీర్పు దినమందు) పుణ్యము తెత్తురో వారికి దానికంటె మేలయినది లభించును. ఎవరు పాపములు తెత్తురో వారు చేసియున్న పాపములంతటి శిక్షయే వారికి లభించును.

85. ఇన్నల్లజీ-ఫరజ-తేలై-కల్-ఖుర్-ఆన-ల-రాద్దుక-
ఇలా-మతే-దిన్. ఖుర్-రబ్బీ-అతే-లము-మన్-జాఅ-
బిల్-హు-దా-వ-మన్-హువ-ఫీ-జలా-లిమ్-ముబీన్. 86.
వమా-కున్త-తర్‌జూ-అన్-యుల్‌ఖా-ఇలై-కల్-కితాబు-
ఇల్లా-రహ్-మతమ్-మిర్-రబ్బిక-ఫలా-తకూ. నన్న-
జహీరల్-లిల్-కాఫిరీన్. 87. వలా-యసుద్-దున్నక-అన్-
ఆయా-తిల్లాహి-బతేద-ఇజ్-ఉన్-జిలత్-ఇలైక-వద్‌ఉ-
ఇలా-రబ్బిక-వలా-తకూనన్న-మినల్-ముష్-రికీన్. 88.
వలా-తద్‌ఉ-మతల్లాహి-ఇలా-హన్-ఆఖర-లా-ఇలాహ-
ఇల్లా-హువ-కుల్లు-షైఇన్-హాలి-కున్-ఇల్లా-వజ్-హహూ.
లహుల్-హుక్ము-వ-ఇలైహి-తుర్-జఊన్.

### *సూరతుల్ అన్ కబూత్, మక్కీ, రుకూ-7, ఆయతెఁ-69*

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్

1. అలిఫ్-లామ్-మీమ్. 2. అ-హసి-బన్నాసు-అన్-యుత్-
రకూ-అన్-యఖూలూ-ఆమన్నా-వ-హుమ్-లా-యుఫ్-
తనూన్. 3. వల-ఖద్-ఫతన్నల్-లజీన-మిన్-ఖబ్-
లిహిమ్-ఫల-యతే-లమన్నల్లా-హుల్-లజీన-సదఖూ-వ-
ల-యతే-లమన్నల్-కాజి-బీన్. 4. అమ్-హసిబల్-లజీన-
యతే-మలూనస్-సయ్యి-ఆతి-అన్-యస్-బిఖూనా. సాఅ-
మా-యహ్-కుమూన్. 5. మన్-కాన-యర్‌జూ-లిఖా-
అల్లాహి-ఫ-ఇన్న-అజ-లల్లాహి-ల-ఆతిన్-వ-హు-వస్-
సమీ-ఉల్-అలీమ్.



إِنَّ الَّذِي فَرَضَ عَلَيْكَ الْقُرْآنَ لَرَادُّكَ إِلَىٰ مَعَادٍ
قُلْ رَبِّي أَعْلَمُ مَنْ جَاءَ بِالْهُدَىٰ وَمَنْ هُوَ فِي ضَلَالٍ
مُبِينٍ ﴿٨٥﴾ وَمَا كُنْتَ تَرْجُو أَنْ يُلْقَىٰ إِلَيْكَ الْكِتَابُ
إِلَّا رَحْمَةً مِنْ رَبِّكَ فَلَا تَكُونَنَّ ظَهِيرًا لِلْكَافِرِينَ ﴿٨٦﴾
وَلَا يَصُدُّنَّكَ عَنْ آيَاتِ اللَّهِ بَعْدَ إِذْ أُنْزِلَتْ إِلَيْكَ
وَادْعُ إِلَىٰ رَبِّكَ وَلَا تَكُونَنَّ مِنَ الْمُشْرِكِينَ ﴿٨٧﴾ وَلَا تَدْعُ
مَعَ اللَّهِ إِلَٰهًا آخَرَ لَا إِلَٰهَ إِلَّا هُوَ كُلُّ شَيْءٍ هَالِكٌ إِلَّا
وَجْهَهُ لَهُ الْحُكْمُ وَإِلَيْهِ تُرْجَعُونَ ﴿٨٨﴾

سُورَةُ الْعَنْكَبُوتِ مَكِّيَّةٌ وَهِيَ تِسْعٌ وَسِتُّونَ آيَةً وَسَبْعُ رُكُوعَاتٍ

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

الم ﴿١﴾ أَحَسِبَ النَّاسُ أَنْ يُتْرَكُوا أَنْ يَقُولُوا آمَنَّا وَهُمْ لَا
يُفْتَنُونَ ﴿٢﴾ وَلَقَدْ فَتَنَّا الَّذِينَ مِنْ قَبْلِهِمْ فَلَيَعْلَمَنَّ اللَّهُ
الَّذِينَ صَدَقُوا وَلَيَعْلَمَنَّ الْكَاذِبِينَ ﴿٣﴾ أَمْ حَسِبَ الَّذِينَ
يَعْمَلُونَ السَّيِّئَاتِ أَنْ يَسْبِقُونَا سَاءَ مَا يَحْكُمُونَ ﴿٤﴾ مَنْ كَانَ
يَرْجُو لِقَاءَ اللَّهِ فَإِنَّ أَجَلَ اللَّهِ لَآتٍ وَهُوَ السَّمِيعُ الْعَلِيمُ ﴿٥﴾



85. ఎవఁడు నీకు ఖురాను (అనుసరించుట) విధించెనో యాతఁడు తప్పక నిన్ను పూర్వ స్థానమునకు తిరిగి
తీసికొని పోవును. ఎవఁడు సత్యమత మందు ఉండెనో ఎవఁడు స్పష్టమైన దుర్మార్గమున పడియుండెనో నా ప్రభువునకు
బాగుగ తెలియును అని ఓ ప్రవక్త! పలుకుము. 86. (ప్రవక్త పదవి లభింపక పూర్వము) నీకు ఖురాను గ్రంథము
లభించునను ఆశ నీకు లేకుండెను. కాని నీప్రభువు అనుగ్రహమువలన లభించెను. కావున నీవు అవిశ్వాసులకు
తోడుపడకుము. 87. నీకు దేవుని వాక్యములు లభించిన పిదప వారు నిన్ను వాని నుండి తొలఁగింపఁగూడదు. నీవు
వారిని నీ ప్రభువు వైపునకు పిలువుము. నీవు విగ్రహారాధకులతో చేరకుము. 88. దేవుని వదలి యితర దైవములను
పిలువకుము. ఆతఁడు తప్ప వేఱు దేవుఁడు లేఁడు. దేవుఁడు తప్ప ప్రతి వస్తువు నశించును. ఆతనికే అధికారము
చెల్లును. మీరు ఆతని యొద్దకే పోవలసి యున్నది.

సూరతుల్ అన్ కబూత్ 29 మక్కీయ : 69 వాక్యములు

అమిత దయాళువును ప్రేమించువాడునగు అల్లాహ్‌పేర.

1.అలిఫ్-లామ్-మీమ్. (చూడుఁడు సూరయే బఖరా) 2. ఏమి? ప్రజలు "మేము విశ్వసించితిమి" అని పలికిన
మాత్రమున వారు తాము పరీక్షింపఁ బడరని తలఁచి యున్నారా! 3. మేము వారికి పూర్వము గడచిన వారిని
పరీక్షించి యున్నాము. కావున నెవరు సత్యవంతులో మఱెవరు అసత్యవంతులో తప్పక దేవుఁడు స్పష్ట పఱచును. 4.
ఏమి? పాపములు చేయునట్టివారు తాము మమ్మునుండి తప్పించికొని పాఱిపోవుదుమని తలంచు చున్నారా! వారు
తీర్మానించుకొను చున్నది చాల చెడ్డది. 5. ఎవఁడు దేవుని దర్శనమందు ఆశ గలిగి యున్నాఁడో తప్పక దేవుని
వాగ్దానము రానున్నది. ఆతఁడే సర్వము వినువాఁడు. సర్వము తెలిసిన వాఁడు.

6. వ-మన్-జాహద-ఫ-ఇన్నమా-యు-జాహిదు-లి-నఫ్-
సిహీ. ఇన్నల్లాహ-ల-గనియ్యున్-తేనిల్-తే-లమీన్. 7.
వల్లజీన-ఆమనూ-వ-తేమి-లుస్-సాలి-హాతి-ల-ను-
కఫ్ఫి-రన్న-తేన్-హుమ్-సయ్యి-ఆతిహిమ్-వల-నజ్జే-
యన్నహుమ్-అహ్-సనల్లజీ-కానూ-యతే-మలూన్. 8. వ-
వస్-సై-నల్-ఇన్సాన-బి-వాలిదైహి-హుస్-నన్. వ-ఇన్-
జాహదాక-లి-తుష్-రిక-బీమా-లైస-లక-బిహీ-ఇల్మున్-
ఫలా-తుతీత్-హుమా-ఇలయ్యా-మర్-జి-ఉకుమ్-ఫ-
ఉనబ్బి-ఉకుమ్-బిమా-కున్తుమ్-తత్-మలూన్. 9.
వల్లజీన-ఆమనూ-వ-తేమి-లుస్-సాలి-హాతి-ల-నుద్-ఖి-
లన్నహుమ్-ఫిస్-సాలి-హీన్. 10. వ-మినన్నాసి-మన్-
యఖూలు-ఆమన్నా-బిల్లాహి-ఫ-ఇజా-ఊజియ-ఫిల్లాహి-
జతేల-ఫిత్-నతన్నాసి-క-అజా-బిల్లాహి. వ-ల-ఇన్-జాఅ-
నస్-రుమ్-మిర్-రబ్బిక-ల-యఖూ-లున్న-ఇన్నాకున్నా-
మతేకుమ్-అవ-లైసల్లాహు-బి-అత్-లమ-బిమా-ఫీ-
సుదూ-రిల్-తేలమీన్. 11. వ-ల-యతే-ల-మన్నల్లా-
హుల్లజీన-ఆమనూ-వ-ల-యతే-లమన్నల్-మునా-
ఫిఖీన్. 12. వ-ఖాలల్-లజీన-కఫరూ-లిల్-లజీన-ఆమ-
నుత్-తబిఊ-సబీలనా-వల్-నహ్-మిల్-ఖతా-యాకుమ్.
వమా-హుమ్-బి-హామిలీన-మిన్-ఖతాయా-హుమ్-మిన్-
షైఇన్. ఇన్నహుమ్-ల-కాజి-బూన్.13. వల-యహ్-
మిలున్న-అస్ఖా-లహుమ్-వ-అస్-ఖాలమ్-మఅ-అస్-
ఖాలిహిమ్-వల-యుస్-అలున్న-యౌమల్-ఖియామతి-
తేమ్మా-కానూ-యఫ్-తరూన్.

امن خلق ٢٠ ٣٩٨ العنكبوت ٢٩

وَمَنْ جَاهَدَ فَإِنَّمَا يُجَاهِدُ لِنَفْسِهٖ ۚ إِنَّ اللّٰهَ لَغَنِيٌّ عَنِ
الْعٰلَمِينَ ﴿٦﴾ وَالَّذِينَ اٰمَنُوا وَعَمِلُوا الصّٰلِحٰتِ لَنُكَفِّرَنَّ
عَنْهُمْ سَيِّاٰتِهِمْ وَلَنَجْزِيَنَّهُمْ أَحْسَنَ الَّذِي كَانُوا يَعْمَلُونَ ﴿٧﴾
وَوَصَّيْنَا الْإِنْسَانَ بِوَالِدَيْهِ حُسْنًا ۚ وَإِنْ جَاهَدٰكَ
لِتُشْرِكَ بِي مَا لَيْسَ لَكَ بِهٖ عِلْمٌ فَلَا تُطِعْهُمَا ۚ إِلَيَّ
مَرْجِعُكُمْ فَأُنَبِّئُكُمْ بِمَا كُنْتُمْ تَعْمَلُونَ ﴿٨﴾ وَالَّذِينَ اٰمَنُوا
وَعَمِلُوا الصّٰلِحٰتِ لَنُدْخِلَنَّهُمْ فِي الصّٰلِحِينَ ﴿٩﴾ وَمِنَ
النَّاسِ مَنْ يَقُولُ اٰمَنَّا بِاللّٰهِ فَإِذَا أُوذِيَ فِي اللّٰهِ جَعَلَ
فِتْنَةَ النَّاسِ كَعَذَابِ اللّٰهِ ۚ وَلَئِنْ جَاءَ نَصْرٌ مِنْ رَبِّكَ
لَيَقُولُنَّ إِنَّا كُنَّا مَعَكُمْ ۚ أَوَلَيْسَ اللّٰهُ بِأَعْلَمَ بِمَا فِي صُدُورِ
الْعٰلَمِينَ ﴿١٠﴾ وَلَيَعْلَمَنَّ اللّٰهُ الَّذِينَ اٰمَنُوا وَلَيَعْلَمَنَّ
الْمُنٰفِقِينَ ﴿١١﴾ وَقَالَ الَّذِينَ كَفَرُوا لِلَّذِينَ اٰمَنُوا اتَّبِعُوا
سَبِيلَنَا وَلْنَحْمِلْ خَطٰيٰكُمْ ۚ وَمَا هُمْ بِحٰمِلِينَ مِنْ خَطٰيٰهُمْ
مِنْ شَيْءٍ ۚ إِنَّهُمْ لَكٰذِبُونَ ﴿١٢﴾ وَلَيَحْمِلُنَّ أَثْقَالَهُمْ وَأَثْقَالًا مَعَ
أَثْقَالِهِمْ ۚ وَلَيُسْأَلُنَّ يَوْمَ الْقِيٰمَةِ عَمَّا كَانُوا يَفْتَرُونَ ﴿١٣﴾ ع

منزل ٥

6. ఎవఁడు పాటుపడునో తన మేలుకొఱకే పాటుపడు చున్నాఁడు. దేవుఁడు సర్వలోకముల వారిని లక్ష్యము
చేయని వాఁడు. 7. ఎవరు విశ్వసించి సత్కార్యాములు చేయుదురో వారి పాపములను వారి నుండి తొలఁగింతుము.
వారు చేసియున్న కర్మలకంటె మేలైన ఫలితము మేము వారికి నొసంగుదుము.8.మానవుఁడు తన తల్లి దండ్రులకు
మేలు చేయవలెనని మేము వానిని ఆజ్ఞాపించి యున్నాము. నీకు తెలియని దానిని నాకు సాటిగ కల్పింపుము అని
వారు నిన్ను బలవంత పఱచినచో నీవు వారికి లోఁ బడకుము. మీరందఱు నా వద్దకు రావలసి యున్నది. కావున
మీరు చేయుచున్న వన్నియు మీకు తెలుపుదును. 9. ఎవరు విశ్వసించి సత్కార్యములు చేయుదురో మేము
వారిని పుణ్యాత్ములలో చేర్పుదుము. 10. ప్రజలలో కొందఱు మేము విశ్వసించితిమని పలుకుదురు. ఆ పిదప
వారికి దేవుని మార్గమందు కష్టము కలిగినచో జనుల హింసలను దేవుని శిక్షవలె వారు తలంతురు. నీ ప్రభువునుండి
సహాయము వచ్చినచో మేము మీతో పాటుంటిమి" అని వారు పలుకుదురు. సర్వలోకుల హృదయములలో
నున్నది దేవునికి తెలియదా! 11. దేవుఁడు తప్పక విశ్వాసులను స్పష్ట పఱచును. వంచకులను స్పష్ట పఱచును. 12.
అవిశ్వాసులు, విశ్వాసులతో మీరు మా మార్గము ననుసరింపుఁడు. మేము మీ పాపములను భరింతుము" అని
పలుకుదురు. వారి పాపములలో నెద్దియు వారు భరింపఁజాలరు. నిశ్చయముగ వారు అసత్యము లాడుచున్నారు.
13. వారు తప్పక తమ పాపములను మోయుదురు. తమ పాపములతో పాటు మఱికొన్ని పాపములను మోయుదురు.
వారు కల్పించుచున్న అసత్యములను గూర్చి తీర్పు దినమందు వారు తప్పక ప్రశ్నింపఁబడుదురు.

14. వల-ఖద్-అర్-సల్నా-నూహన్-ఇలా-ఖౌమిహీ-ఫ-
లబిస-ఫీహిమ్-అల్ఫ-సనతిన్-ఇల్లా-ఖమ్-సీన-ఆమన్.
ఫ-అఖజ-హుముత్-తూఫాను-వ-హుమ్-జాలిమూన్. 15.
ఫ-అన్-జైనాహు-వ-అస్-హాబస్-సఫీనతి-వ-జ-అల్నాహా-
ఆయతల్-లిల్-ఆలమీన్. 16. వ-ఇబ్రాహీమ-ఇజ్-ఖాల-
లి-ఖౌమి-హిఅ్-బుదుల్లాహ-వత్తఖూహు-జాలికుమ్-
ఖైరుల్-లకుమ్-ఇన్-కున్-తుమ్-తఅ్-లమూన్. 17.
ఇన్నమా-తఅ్-బుదూన-మిన్-దూనిల్లాహి-ఔసా-నన్-వ-
తఖ్-లుఖూన-ఇఫ్-కన్. ఇన్నల్లజీన-తఅ్-బుదూన-మిన్-
దూనిల్లాహి-లా-యమ్-లికూన-లకుమ్-రిజ్-ఖన్-ఫబ్-
తగూ-ఇన్-దల్లాహిర్-రిజ్ఖ-వఅ్-బుదూహు-వష్-కురూ-
లహూ. ఇలైహి-తుర్-జఊన్. 18. వ-ఇన్-తుకజ్-జిబూ-
ఫ-ఖద్-కజ్జబ-ఉమ-ముమ్-మిన్-ఖబ్-లికుమ్-వమా-
అలర్-రసూలి-ఇల్-లల్-బలాగుల్-ముబీన్. 19. అవ-
లమ్-యరౌ-కైఫ-యుబ్-ది-ఉల్లాహుల్-ఖల్ఖ-సుమ్మ-
యుఈ-దుహూ. ఇన్న-జాలిక-అలల్లాహి-యసీర్. 20.
ఖుల్-సీరూ-ఫిల్-అర్జి-ఫన్-జురూ-కైఫ-బద-అల్-
ఖల్ఖ-సుమ్మల్లాహు-యున్-షిఉన్-నష్-అతల్-ఆఖిరత.
ఇన్నల్లాహ-అలా-కుల్లి-షైఇన్-ఖదీర్. 21. యు-అజ్-
జిబు-మన్-యషాఉ-వ-యర్-హము-మన్-యషాఉ-వ-
ఇలైహి-తుఖ్-లబూన్.

امن خلق ٢٠ ٣٩٩ العنكبوت ٢٩

وَلَقَدْ اَرْسَلْنَا نُوْحًا اِلٰى قَوْمِهٖ فَلَبِثَ فِيْهِمْ اَلْفَ سَنَةٍ
اِلَّا خَمْسِيْنَ عَامًا ؕ فَاَخَذَهُمُ الطُّوْفَانُ وَهُمْ ظٰلِمُوْنَ ﴿١٤﴾
فَاَنْجَيْنٰهُ وَاَصْحٰبَ السَّفِيْنَةِ وَجَعَلْنٰهَاۤ اٰيَةً لِّلْعٰلَمِيْنَ ﴿١٥﴾
وَاِبْرٰهِيْمَ اِذْ قَالَ لِقَوْمِهِ اعْبُدُوا اللّٰهَ وَاتَّقُوْهُ ؕ ذٰلِكُمْ
خَيْرٌ لَّكُمْ اِنْ كُنْتُمْ تَعْلَمُوْنَ ﴿١٦﴾ اِنَّمَا تَعْبُدُوْنَ مِنْ
دُوْنِ اللّٰهِ اَوْثَانًا وَّتَخْلُقُوْنَ اِفْكًا ؕ اِنَّ الَّذِيْنَ
تَعْبُدُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ لَا يَمْلِكُوْنَ لَكُمْ رِزْقًا فَابْتَغُوْا
عِنْدَ اللّٰهِ الرِّزْقَ وَاعْبُدُوْهُ وَاشْكُرُوْا لَهٗ ؕ اِلَيْهِ
تُرْجَعُوْنَ ﴿١٧﴾ وَاِنْ تُكَذِّبُوْا فَقَدْ كَذَّبَ اُمَمٌ مِّنْ
قَبْلِكُمْ ؕ وَمَا عَلَى الرَّسُوْلِ اِلَّا الْبَلٰغُ الْمُبِيْنُ ﴿١٨﴾
اَوَلَمْ يَرَوْا كَيْفَ يُبْدِئُ اللّٰهُ الْخَلْقَ ثُمَّ يُعِيْدُهٗ ؕ
اِنَّ ذٰلِكَ عَلَى اللّٰهِ يَسِيْرٌ ﴿١٩﴾ قُلْ سِيْرُوْا فِى الْاَرْضِ
فَانْظُرُوْا كَيْفَ بَدَاَ الْخَلْقَ ثُمَّ اللّٰهُ يُنْشِئُ
النَّشْاَةَ الْاٰخِرَةَ ؕ اِنَّ اللّٰهَ عَلٰى كُلِّ شَىْءٍ قَدِيْرٌ ﴿٢٠﴾
يُعَذِّبُ مَنْ يَّشَآءُ وَيَرْحَمُ مَنْ يَّشَآءُ ۚ وَاِلَيْهِ تُقْلَبُوْنَ ﴿٢١﴾

منزل ٥

14. మేము నూహును అతని జనుల వద్దకు ప్రవక్తగా పంపితిమి. పిదప అతఁడు వారిలో ఏఁబది తక్కువ
వెయ్యి సంవత్సరము లుండెను. ఆ పిదప వారిని తుపాను వచ్చి పట్టెను. వారు పాపాత్ములుగ నుండిరి. 15. మరల
మేము అతనిని మఱియు నావలో నెక్కిన వారిని రక్షించితిమి. సర్వలోకముల వారికొఱకు దానిని ఒక సూచనగఁ
జేసితిమి. 16. మేము ఇబ్రాహీమును (ప్రవక్తగ) పంపినపుడు అతఁడు తన జనులతో "మీరు దేవుని నారాధింపుఁడు.
అతనికి భయపడుఁడు. మీకు తెలివి యున్నచో ఇది మీకు చాల మేలైనది. 17. దేవుని వదలి మీరు ఆరాధించునవి
విగ్రహములు మాత్రమే. మీరు అసత్యము కల్పించుచున్నారు. దేవుని వదలి మీరు ఎవరిని ఆరాధించు చున్నారో
వారు మీకు ఆహారము నొసంగు అధికారము గలవారు కారు. కావున మీరు దేవుని వద్ద ఆహారము కోరుఁడు.
అతనినే ఆరాధింపుఁడు. అతనికే కృతజ్ఞత చూపుఁడు. మీరందఱు అతని యొద్దకే పోవలసి యున్నది. 18. మీరు
తిరస్కరించితిరి. మీకు పూర్వమున్న సంఘములు కూడ తిరస్కరించినవి. స్పష్టముగ ఉపదేశము చేయుటయే
ప్రవక్త పని." అని పలికెను. 19. దేవుఁడు సృష్టిని ఎట్లు ప్రారంభించుచున్నాఁడో వారికి తెలియదా! మరల అతఁడే
దానిని చేయును. ఇది దేవునికి చాల సులువైనది 20. మీరు భూసంచారము చేసి యెట్లు దేవుడు సృష్టిని ప్రారంభించెనో
చూడుడు. మరల అతడే రెండవసారి సృష్టించును. నిశ్చయముగ దేవుఁడు ప్రతి దానిపై శక్తి గలవాఁడు. 21. తాను
కోరు వారిని శిక్షించును. తాను కోరు వారిని అనుగ్రహించును. మీరందఱు అతని యొద్దకే పోవలసి యున్నది.

22. వమా-అన్-తుమ్-బి-ముత్-జిజీన-ఫిల్-అర్‌జి-
వలా-ఫిస్-సమాఇ-వమా-లకుమ్-మిన్-దూనిల్లాహి-మిన్-
వలియ్యిన్-వలా-నసీర్. 23. వల్లజీన-కఫరూ-బి-ఆయా-
తిల్లాహి-వ-లిఖా-ఇహీ-ఉలాఇక-యఇసూ-మిర్-రహ్-
మతీ-వ-ఉలా-ఇక-లహుమ్-తజా-బున్-అలీమ్. 24.
ఫ మా-కాన-జవాబ-ఖౌమిహీ-ఇల్లా-అన్-ఖాలుఖ్-
తులూహు-ఔ-హర్రిఖూహు-ఫ-అన్-జాహు-ల్లాహు-మినన్-
నారి. ఇన్న-ఫీ-జాలిక-ల-ఆయాతిల్-లి-ఖౌమిన్-
యూమినూన్. 25. వ-ఖాల-ఇన్నమత్-తఖజ్-తుమ్-
మిన్-దూనిల్లాహి-ఔసానమ్-మవద్దత-బైనికుమ్-ఫిల్-
హయాతిద్-దున్యా-సుమ్మ-యౌమల్-ఖియామతి-యక్-
ఫురు-బత్-జుకుమ్-బి-బత్-జిన్-వ-యల్-అను-బత్-
జు కుమ్-బత్-జన్-వ-మావా-కుమున్నారు-వమా-
లకుమ్-మినన్-నాసిరీన్. 26.ఫ-ఆమన-లహూ-లూతున్-
వ-ఖాల-ఇన్నీ-ముహా-జిరున్-ఇలా-రబ్బీ-ఇన్నహూ-
హువల్-అజీజుల్-హకీమ్. 27. వవ-హబ్నా-లహూ-ఇస్-
హాఖ-వ-యత్-ఖూబ-వ-జఅల్నా-ఫీ-జుర్రీ-యతి-హిన్-
నుబువ్వత-వల్-కితాబ-వ-ఆతైనాహు-అజ్-రహూ-ఫిద్-
దున్యా-వ-ఇన్నహూ-ఫిల్-ఆఖిరతి-ల-మినస్-సాలిహీన్.
28. వలూ-తన్-ఇజ్-ఖాల-లి-ఖౌమిహీ-ఇన్నకుమ్-ల-
తాతూ-నల్-ఫాహి-షత-మా-సబఖ-కుమ్-బిహా-మిన్-
అహదిమ్-మినల్-ఆలమీన్.

امن خلق ٢٠ ۔۔۔ ٤٠٠ ۔۔۔ العنكبوت ٢٩

وَمَآ اَنْتُمْ بِمُعْجِزِيْنَ فِي الْاَرْضِ وَلَا فِي السَّمَآءِ ۫ وَمَا
لَكُمْ مِّنْ دُوْنِ اللّٰهِ مِنْ وَّلِيٍّ وَّلَا نَصِيْرٍ ﴿٢٢﴾ وَالَّذِيْنَ
كَفَرُوْا بِاٰيٰتِ اللّٰهِ وَلِقَآئِهٖٓ اُولٰٓئِكَ يَئِسُوْا مِنْ رَّحْمَتِيْ
وَاُولٰٓئِكَ لَهُمْ عَذَابٌ اَلِيْمٌ ﴿٢٣﴾ فَمَا كَانَ جَوَابَ قَوْمِهٖٓ
اِلَّآ اَنْ قَالُوا اقْتُلُوْهُ اَوْ حَرِّقُوْهُ فَاَنْجٰىهُ اللّٰهُ مِنَ النَّارِ ؕ
اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيٰتٍ لِّقَوْمٍ يُّؤْمِنُوْنَ ﴿٢٤﴾ وَقَالَ اِنَّمَا اتَّخَذْتُمْ
مِّنْ دُوْنِ اللّٰهِ اَوْثَانًا ۙ مَّوَدَّةَ بَيْنِكُمْ فِي الْحَيٰوةِ
الدُّنْيَا ۚ ثُمَّ يَوْمَ الْقِيٰمَةِ يَكْفُرُ بَعْضُكُمْ بِبَعْضٍ
وَّيَلْعَنُ بَعْضُكُمْ بَعْضًا ۫ وَّمَاْوٰىكُمُ النَّارُ وَمَا لَكُمْ
مِّنْ نّٰصِرِيْنَ ﴿٢٥﴾ فَاٰمَنَ لَهٗ لُوْطٌ ۘ وَقَالَ اِنِّيْ مُهَاجِرٌ
اِلٰى رَبِّيْ ؕ اِنَّهٗ هُوَ الْعَزِيْزُ الْحَكِيْمُ ﴿٢٦﴾ وَوَهَبْنَا لَهٗٓ اِسْحٰقَ
وَيَعْقُوْبَ وَجَعَلْنَا فِيْ ذُرِّيَّتِهِ النُّبُوَّةَ وَالْكِتٰبَ
وَاٰتَيْنٰهُ اَجْرَهٗ فِي الدُّنْيَا ۚ وَاِنَّهٗ فِي الْاٰخِرَةِ لَمِنَ
الصّٰلِحِيْنَ ﴿٢٧﴾ وَلُوْطًا اِذْ قَالَ لِقَوْمِهٖٓ اِنَّكُمْ لَتَاْتُوْنَ
الْفَاحِشَةَ ۫ مَا سَبَقَكُمْ بِهَا مِنْ اَحَدٍ مِّنَ الْعٰلَمِيْنَ ﴿٢٨﴾

ع ٢ ۔ ٩ ۔ ١٤ ۔ وقف لازم

منزل ٥

22. మీరు భూమిలోఁగాని ఆకాశములోఁగాని అతని నుండి తప్పించికొని పోఁజాలరు. దేవుఁడు తప్ప మీ కెవఁడును రక్షకుఁడు గాని సహాయుఁడుగాని లేఁడు. 23. ఎవరు దేవుని వాక్యములను అతని దర్శనమును తిరస్కరించిరో వారు నా అనుగ్రహమును గూర్చి నిరాశ చెందినవారు. వారి కొఱకు దుఃఖకరమైన బాధ యున్నది. 24. ఆ పిదప ఆయన జనులు ఏమియు జవాబియ్యలేక అయనను చంపివేయుఁడు. లేదా అయనను కాల్చివేయుఁడు అని మాత్రము పలికిరి. ఆ పిదప దేవుఁడు ఆయనను అగ్ని నుండి రక్షించెను. ఇందు విశ్వసించు జనులకు గొప్ప సూచనలు గలవు. 25. మీ పరస్పర ఇహలోక మందలి సంబంధమును బట్టి మాత్రమే మీరు దేవుని వదలి విగ్రహములను (పూజ్యముగ) కల్పించుకొన్నది. పిదప తీర్పు దినమందు ఒకరినొకరు తిరస్కరింతురు. ఒకరినొకరు శపించుకొందురు. నరకాగ్ని మీ నివాసమగును. మీ కెవఁడును సహాయుఁడుండఁడు. 26. పిదప లూతు ఆయనను నమ్మెను. నేను నా ప్రభువుకొఱకు నా జన్మభూమి వదలి పోయెదను. నిశ్చయముగ అతఁడే సర్వశక్తుఁడు. వివేచనాపరుఁడు అని పలికెను. 27. మేము ఇబ్రాహీమునకు ఇస్హాఖును నొసంగితిమి. ఆయన సంతానమందు ప్రవక్త పదవిని గ్రంథమును నుంచితిమి. ఆయన ఫలితము ఆయనకు ఇహమందు నొసంగితిమి. పరలోకములోను పుణ్యాత్ములతో పాటు చేరి యుండును. 28. మేము లూతును ప్రవక్తగ పంపి నపుడు ఆయన తన జనులతో మీరు చాల అసహ్యామైన పని చేయుచున్నారు. మీకు పూర్వము లోకములలో నున్న వారిలో నెవఁడును దానిని చేయలేదు.

29. అ-ఇన్నకుమ్-ల-తాతూనర్-రిజాల-వ-తఖ్-తేఊ-
నస్-సబీల.వ-తాతూన-ఫీ-నాదీ-కుముల్-మున్-
కర.ఫమా-కాన-జవాబ-ఖౌమిహీ-ఇల్లా-అన్-ఖాలూతినా-బి-
అజా-బిల్లాహి-ఇన్-కున్త-మినస్-సాదిఖీన్. 30. ఖాల-
రబ్బిన్-సుర్నీ-అలల్-ఖౌమిల్-ముఫ్-సిదీన్. 31. వ-
లమ్మా-జాఅత్-రుసులునా-ఇబ్రాహీమ-బిల్-బుష్రా-
ఖాలూ-ఇన్నా-ముహ్లికూ-అహ్లి-హాజిహిల్-ఖర్యతి-
ఇన్న-అహ్-లహా-కానూ-జాలిమీన్. 32. ఖాల-ఇన్న-ఫీహా-
లూతన్. ఖాలూ-నహ్ను-అఅ్-లము-బి-మన్-ఫీహా-ల-
నునజ్-జియన్నహూ-వ-అహ్-లహూ-ఇల్లమ్-రఅ-తహూ-
కానత్-మినల్-గాబిరీన్. 33. వలమ్మా-అన్-జాఅత్-
రుసులునా-లూతన్-సీఅ-బి-హిమ్-వ-జాఖ-బి-హిమ్-జర్-
అన్-వ-ఖాలూ-లా-తఖఫ్-వలా-తహ్-జన్-ఇన్నా-
మునజ్‌జూక-వ-అహ్‌లక-ఇల్లమ్-రఅ-తక-కానత్-
మినల్-గాబిరీన్. 34. ఇన్నా-మున్-జిలూన-అలా-అహ్లి-
హాజి-హిల్-ఖర్యతి-రిజ్-జమ్-మినస్-సమాఇ-బిమా-
కానూ-యఫ్-సుఖూన్. 35. వల-ఖత్-తరక్నా-మిన్‌హా-
ఆయతమ్-బయ్యి-నతల్-లి-ఖౌమిన్-యఅ్-ఖిలూన్. 36.
వ-ఇలా-మద్యన-అఖాహుమ్-షుఐ-బన్-ఫ-ఖాల-యా-
ఖౌ-మిఅ్-బుదుల్లాహ-వర్-జుల్-యౌమల్-ఆఖిర-వలా-
తఅ్-సౌ-ఫిల్-అర్జి-ముఫ్-సిదీన్.

امن خلق ٢٠ ٤٠١ العنكبوت ٢٩

أَئِنَّكُمْ لَتَأْتُونَ الرِّجَالَ وَتَقْطَعُونَ السَّبِيلَ ۙ وَتَأْتُونَ
فِي نَادِيكُمُ الْمُنكَرَ ۖ فَمَا كَانَ جَوَابَ قَوْمِهِ إِلَّا أَن قَالُوا
ائْتِنَا بِعَذَابِ اللَّهِ إِن كُنتَ مِنَ الصَّادِقِينَ ﴿٢٩﴾ قَالَ رَبِّ
انصُرْنِي عَلَى الْقَوْمِ الْمُفْسِدِينَ ﴿٣٠﴾ وَلَمَّا جَاءَتْ رُسُلُنَا
إِبْرَاهِيمَ بِالْبُشْرَىٰ قَالُوا إِنَّا مُهْلِكُو أَهْلِ هَٰذِهِ
الْقَرْيَةِ ۖ إِنَّ أَهْلَهَا كَانُوا ظَالِمِينَ ﴿٣١﴾ قَالَ إِنَّ فِيهَا
لُوطًا ۚ قَالُوا نَحْنُ أَعْلَمُ بِمَن فِيهَا ۖ لَنُنَجِّيَنَّهُ وَأَهْلَهُ
إِلَّا امْرَأَتَهُ كَانَتْ مِنَ الْغَابِرِينَ ﴿٣٢﴾ وَلَمَّا أَن جَاءَتْ
رُسُلُنَا لُوطًا سِيءَ بِهِمْ وَضَاقَ بِهِمْ ذَرْعًا وَقَالُوا
لَا تَخَفْ وَلَا تَحْزَنْ ۖ إِنَّا مُنَجُّوكَ وَأَهْلَكَ إِلَّا
امْرَأَتَكَ كَانَتْ مِنَ الْغَابِرِينَ ﴿٣٣﴾ إِنَّا مُنزِلُونَ عَلَىٰ أَهْلِ
هَٰذِهِ الْقَرْيَةِ رِجْزًا مِّنَ السَّمَاءِ بِمَا كَانُوا يَفْسُقُونَ ﴿٣٤﴾
وَلَقَد تَّرَكْنَا مِنْهَا آيَةً بَيِّنَةً لِّقَوْمٍ يَعْقِلُونَ ﴿٣٥﴾ وَإِلَىٰ
مَدْيَنَ أَخَاهُمْ شُعَيْبًا فَقَالَ يَا قَوْمِ اعْبُدُوا اللَّهَ وَ
ارْجُوا الْيَوْمَ الْآخِرَ وَلَا تَعْثَوْا فِي الْأَرْضِ مُفْسِدِينَ ﴿٣٦﴾

منزل ٥

29. ఏమి? మీరు పురుషులతో అసహ్యమైన చెడ్డపని చేయుచున్నారు. మఱియు దారి కొట్టుదురు. మీరు మీ
సభలో చెడ్డ పని చేయుదురు" అని పలికెను. ఆ పిదప ఆయన జనులు ఏమియు జవాబు ఇయ్యలేక పోయిరి. కాని
"నీవు సత్యవంతుఁడవే అయినచో దేవుని శిక్షను తీసికొని రమ్ము" అని మాత్రము పలుక సాగిరి. 30. "ఓ నా ప్రభువా!
దుష్టజనులపై నాకు జయము నొసంగుము" అని లూతు పలికెను. 31. మేము పంపిన దూతల సువార్త తీసికొని
ఇబ్రాహీము వద్దకు వచ్చినపుడు వారు "మేము ఈ పురము వారిని నాశము చేయుదుము. నిశ్చయముగ అచ్చటి
వారలు భూమిపై చాల దుర్మార్గులుగా నున్నారు" అని పలికిరి. 32. (అపుడు) ఇబ్రాహీము "ఆ పురమందు లూతు
కూడనున్నాఁడే" అని పలికెను. "అందున్న వారు మాకు బాగుగ తెలియుదురు. మేము ఆయన భార్యను తప్ప
ఆయనను మిగిలిన ఆయన యింటి వారిని రక్షింతుము. ఆయన భార్య వెనుక చిక్కుకొను వారలలో చేరినది" అని
దేవదూతలు పలికిరి. 33. మేము పంపిన దూతలు లూతు వద్దకు రాఁగా ఆయన వారిని చూచి చాల చింతించెను.
ఆయన మనస్సునకు చాల కష్టము గలిగెను. (అపుడు) వారు "నీవు భయపడకుము. దుఃఖింపకుము. మేము నీ
భార్యను తప్ప నిన్నును మిగిలిన నీ యింటి వారిని రక్షింతుము ఆమె వెనుక చిక్కుకొను వారలలో చేరును. 34. ఈ
పురము వారు చేయుచున్న అక్రమములను గూర్చి వారిపై నొక ఆపదను ఆకాశమునుండి పంపుదుము" అని
పలికిరి. 35. బుద్ధిమంతులకు అందు స్పష్టమైన కొన్ని సూచనలను ఉంచి యున్నారము. 36. మేము మద్యను
వారి యొద్దకు వారి సహోదరుఁడగు షుఐబును పంపితిమి. కావున ఆయన "ఓ జనులార! మీరు దేవుని నారాధింపుఁడు.
తుది దినమునకు భయపడుఁడు. భూమిపై విప్లవములు చేయుచు తిరుగకుఁడు" అని పలికెను.

37. ఫ-కజ్-జెబూ-హు-ఫ-అఖ-జేత్-హుముర్-రజ్-ఫతు-ఫ-అస్-బహూ-ఫీ-దారి-హిమ్-జాసి-మీన్. 38. వ-ఆదన్-వ-సమూద-వ-ఖేత్-తబయ్యన-లకుమ్-మిమ్-మసా-కిని-హిమ్-వ-జేయ్యన-లహు-ముష్-షైతాను-అత్-మాలహుమ్-ఫ-సేద్దహుమ్-అనిస్-సబీలి-వ-కానూ-ముస్-తబ్-సేరీన్. 39. వ-ఖారూన-వ-ఫిర్‌జేన-వ-హామాన-వ-ల-ఖద్-జా-అహుమ్-మూసా-బిల్-బయ్యి-నాతి-ఫస్-తక్-బరూ-ఫిల్-అర్జి-వమా-కానూ-సాబిఖీన్. 40. ఫ-కుల్లన్-అఖజ్నా-బి-జమ్-బిహీ-ఫ-మిన్-హుమ్-మన్-అర్-సల్నా-అలైహి-హాసి-బన్-వ-మిన్‌హుమ్-మన్-అఖ-జేత్-హుస్-సైహేతు-వ-మిన్-హుమ్-మన్-ఖసఫ్నా-బి-హిల్-అర్జ-వ-మిన్-హుమ్-మన్-అగ్-రఖ్నా-వమా-కానల్లాహు-లి-యజ్-లిమ-హుమ్-వలాకిన్-కానూ-అన్‌ఫుస-హుమ్-యజ్-లిమూన్. 41. మస-లుల్-లజీనత్-తఖజూ-మిన్-దూనిల్లాహి-ఔ-లియాఅ-కమస-లిల్-అన్-కబూతి-ఇత్-తఖ-జేత్-బై తన్-వ-ఇన్న-ఔహనల్-బుయూతి-ల-బైతుల్-అన్-కబూతి-లౌ-కానూ-యత్-లమూన్. 42. ఇన్నల్లాహ-యత్-లము-మా-యద్-ఊన-మిన్-దూనిహీ-మిన్-షైఇన్. వ-హువల్-అజీజుల్-హేకీమ్. 43. వ-తిల్-కల్-అమ్‌సాలు-నజ్-రిబుహా-లిన్నాసి-వమా-యత్-ఖిలుహా-ఇల్లల్-ఆలిమూన్. 44. ఖల-ఖల్లా-హుస్-సమా-వాతి-వల్-అర్జ-బిల్-హేఖ్ఖి. ఇన్న-ఫీ-జాలిక-ల-ఆయతల్-లిల్-మూమి-నీన్.

امن خلق ٢٠ ٤٠٢ العنكبوت ٢٩

فَكَذَّبُوهُ فَأَخَذَتْهُمُ الرَّجْفَةُ فَأَصْبَحُوا فِي دَارِهِمْ
جٰثِمِينَ ﴿٣٧﴾ وَعَادًا وَّثَمُودَا۟ وَقَد تَّبَيَّنَ لَكُم مِّن مَّسٰكِنِهِمْ
وَزَيَّنَ لَهُمُ الشَّيْطٰنُ أَعْمٰلَهُمْ فَصَدَّهُمْ عَنِ السَّبِيلِ
وَكَانُوا مُسْتَبْصِرِينَ ﴿٣٨﴾ وَقٰرُونَ وَفِرْعَوْنَ وَهٰمٰنَ وَلَقَدْ
جَآءَهُم مُّوسٰى بِالْبَيِّنٰتِ فَاسْتَكْبَرُوا فِي الْأَرْضِ وَمَا كَانُوا
سٰبِقِينَ ﴿٣٩﴾ فَكُلًّا أَخَذْنَا بِذَنۢبِهِۦ فَمِنْهُم مَّنْ أَرْسَلْنَا عَلَيْهِ
حَاصِبًا وَمِنْهُم مَّنْ أَخَذَتْهُ الصَّيْحَةُ وَمِنْهُم مَّنْ خَسَفْنَا
بِهِ الْأَرْضَ وَمِنْهُم مَّنْ أَغْرَقْنَا وَمَا كَانَ اللَّهُ لِيَظْلِمَهُمْ
وَلٰكِن كَانُوا أَنفُسَهُمْ يَظْلِمُونَ ﴿٤٠﴾ مَثَلُ الَّذِينَ اتَّخَذُوا
مِن دُونِ اللَّهِ أَوْلِيَآءَ كَمَثَلِ الْعَنكَبُوتِ اتَّخَذَتْ بَيْتًا وَ
إِنَّ أَوْهَنَ الْبُيُوتِ لَبَيْتُ الْعَنكَبُوتِ لَوْ كَانُوا يَعْلَمُونَ ﴿٤١﴾
إِنَّ اللَّهَ يَعْلَمُ مَا يَدْعُونَ مِن دُونِهِۦ مِن شَيْءٍ وَهُوَ
الْعَزِيزُ الْحَكِيمُ ﴿٤٢﴾ وَتِلْكَ الْأَمْثٰلُ نَضْرِبُهَا لِلنَّاسِ وَمَا
يَعْقِلُهَآ إِلَّا الْعٰلِمُونَ ﴿٤٣﴾ خَلَقَ اللَّهُ السَّمٰوٰتِ وَ
الْأَرْضَ بِالْحَقِّ إِنَّ فِي ذٰلِكَ لَءَايَةً لِّلْمُؤْمِنِينَ ﴿٤٤﴾

منزل ٥

37 ఆ పిదప వారు ఆయనను తిరస్కరింపఁగా భూకంపము కలిగి వారు తమ యిండ్లలో తల క్రిందులుగ పడి పోయిరి. 38. మేము ఆదును సమూదును నాశము చేసితిమి. వారి నివాసముల వలన వారి విషయము స్పష్టముగ మీకు తెలిసి యున్నది. సైతాను వారి కర్మలను వారికి మంచివిగ కనఁబడు నట్టు చేసెను. వారిని మార్గము నుండి ఆటంక పఱచెను. వారు తెలివిగల వారలుగ నుండిరి. 39. మేము ఖారూనును ఫిరౌనును హామానును నాశము చేసితిమి. వారియొద్దకు మూసా స్పష్టమైన సూచనలు తీసికొని వచ్చెను. ఆ పిదప వారు భూమిపై గర్వింప సాగిరి. వారు తప్పించుకొని పాఱిపోఁజాలరైరి. 40. ఆ పిదప మేము ప్రతి వానిని వాని పాపములను గూర్చి పట్టితిమి. వారిలోని కొందఱిపై తీవ్రమైన గాలిని పంపితిమి. వారిలోకొందఱిని భయంకరమైన శబ్దము వచ్చి పట్టెను. మేము వారిలో కొందఱిని భూమిలోనికి అణఁగఁద్రొక్కితిమి. వారిలోని కొందఱిని నీటిలో ముంచి వేసితిమి. దేవుఁడు వారిపై అన్యాయము చేయువాఁడు కాఁడు. కాని వారే తమ యాత్మలకు అన్యాయములు చేసికొను చుండిరి. 41. ఎవరు దేవుని వదలి యితరులను పోషకులఁగజేసికొని యున్నారో వారు సాలెపురుగును పోలియున్నారు. అది ఒక యిల్లు (వల) నిర్మించెను. నిశ్చయముగ అన్ని యిండ్లలో కంటె చాల బలహీనమైనది సాలెపురుగు యొక్క యిల్లు. వారికి బుద్ధి యున్నచో (అట్లు చేసికొనరు). 42. వారు దేవుని వదలి ఏయే వస్తువులను పూజించు చున్నారో అది దేవునికి బాగుగ తెలియును. అతఁడే సర్వశక్తుఁడు. వివేచనాపరుఁడు 43. ఈ ఉదాహరణమును మేము ప్రజలకు వివరించు చున్నారము. బుద్ధిమంతులే వానిని గ్రహింతురు. 44. దేవుఁడు ఆకాశములను భూమిని తగినట్లుగ సృష్టించెను. ఇందు విశ్వసించు వారలకు గొప్ప సూచన గలదు.